వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 6 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

సీఎంకు సౌదీ బాధితుడి కృతజ్ఞతలు

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో సౌదీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రూవి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ శనివారం సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటిపని కోసం కువైట్‌కు వెళ్లిన రవిని అక్కడి యజమాని అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరిగా పని చేయించాడు. తాను నరకం అనుభవిస్తున్నానంటూ సీఎం రేవంత్‌ను వేడుకున్న వీడియో గత ఆగస్టులో సామాజిక - మిగతా 2వ పేజీలో

కుటుంబాన్ని బలిగొన్న ఆన్‌లైన్ బెట్టింగ్

రూ.7 లక్షలు, స్థలం తాకట్టు పెట్టి తెచ్చిన 6 లక్షలు కొడుకు ఖాతాలో..

ఎడపల్లి, అక్టోబరు 5: ఓ యువకుడి ఆన్‌లైన్ బెట్టింగ్ మోజు ఏకంగా కుటుంబాన్నే బలి తీసుకుంది. బెట్టింగుల్లో కొడుకు చేసిన అప్పులు తీర్చలేక.. అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తాళలేక అతనితో పాటు తల్లిదండ్రులూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. నిజామాబాద్ జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. - మిగతా 2వ పేజీలో

అనాథల్ని చేయం

- మూసీ పరీవాహక ప్రజలు ఆందోళన చెందొద్దు
- ఆదుకుంటాం.. ప్రత్యామ్నాయం చూపిస్తాం
- 10 వేల కోట్లు ఖర్చు చేసేందుకైనా సిద్ధం
- ప్రతిపక్షాలుగా సలహాలివ్వండి.. స్వీకరిస్తాం
- కేసీఆర్, కేటీఆర్ ఆస్తుల్లో సగం ఇవ్వగలరా?
- సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం
- కాదు.. జైలుకెళ్లి చిప్పకూడు తినడం ఖాయం
- కాకా స్ఫూర్తితో ముందుకు సాగుతాం
- వెంకటస్వామి జయంతి వేడుకల్లో సీఎం
- మూసీ నిర్వాసితుల జీవనోపాధికి కమిటీ

రవీంద్రభారతి, అక్టోబరు 5: మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిర్వాసితులను ప్రభుత్వం అనాథల్ని చేయదని, తప్పకుండా ఆదుకునే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఎవరైనా రెచ్చగొడితే.. వారి మాటలు నమ్మవద్దని సూచించారు. వారి ఫాంహౌసలను కాపాడుకునేందుకు పేదలను రక్షణ కవచంగా వాడుకుంటున్నారు తప్ప.. పేదల ప్రయోజనం కోసం కాదని ఆరోపించారు. కాలుష్య వాతావరణంలో మూసీ రివర్ బెడ్‌లో నివాసముంటున్నారంటే.. వారంతా నిరుపేదలేనని పేర్కొన్నారు. బఫర్‌జోన్‌లో ఉన్నవారంతా డబ్బులున్నవారు కాదని, పేదవారని అన్నారు. వీరికి ఏం చేస్తే బాగుటుందో ప్రతిపక్షాలు సూచనలు ఇవ్వాలే తప్ప.. అనవసర రాద్ధాంతం చేయకూడదని హితవు పలికారు. శనివారం కాంగ్రెస్ దివంగత నేత జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది నేతల్లో కాకా ఒకరని అన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియాగాంధీని ఒప్పించారని తెలిపారు. అయినా.. గత ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా జరపలేదని విమర్శించారు. కాకా పేదల మనిషి అని, 80 వేల మందికి పైగా నిరుపేదలకు ఇళ్లు ఇప్పించారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2వ పేజీలో



సీఎంపై పరువునష్టం దావా వేస్తా..

- అడ్డగోలుగా మాట్లాడిన మంత్రినీ వదలను
- మూసీ గబ్బంతా సీఎం, మంత్రుల నోట్లోనే: కేటీఆర్
- హైడ్రాకు చట్టబద్ధత.. గెజిట్ విడుదల
- కొడంగల్‌లో రెడ్డికుంటలో రేవంత్‌రెడ్డి ఇల్లు
- సీఎంకు దమ్ముంటే.. ఆ ఇల్లు కూలగొట్టాలి: కేటీఆర్
- రంగారెడ్డి జిల్లా కందుకూరులో బీఆర్ఎస్ రైతు ధర్నా

రంగారెడ్డి అర్బన్/కందుకూరు/మహేశ్వరం, అక్టోబరు5: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్‌రెడ్డిపై, రాష్ట్ర మంత్రులపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీ గబ్బు అంతా ముఖ్యమంత్రి నోట్లో, మంత్రుల నోట్లోనే ఉందని, సీఎం మాటలు రోత పుట్టించేలా ఉన్నాయని అన్నారు. రేవంత్ గబ్బు మాటల - మిగతా 2వ పేజీలో

తెలంగాణ బియ్యం కావాలన్న ఫిలిప్పీన్స్

ఉత్తమ్‌తో ఆ దేశ ఆహార మంత్రి చర్చలు

3 లక్షల టన్నుల ఎగుమతికి ప్రతిపాదన

హైదరాబాద్: తెలంగాణ బియ్యం కావాలని ఫిలిప్పీన్స్ కోరింది. ఆ దేశ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి రోజేర్స్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఈ విషయంపై చర్చించారు. ఆ దేశ ప్రతినిధులు కొద్దిరోజుల క్రితం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, ఇతర నిపుణులతో మాట్లాడివెళ్లారు. శనివారమిక్కడ పౌరసరఫరాల భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఫిలిప్పీన్స్ మంత్రి రోజేర్స్ పాల్గొన్నారు. తెలంగాణ నుంచి 3 లక్షల టన్నుల బియ్యం ఎగుమతులపై ప్రతిపాదనపై - మిగతా 2వ పేజీలో

కేటీఆర్ అమెరికాలో చదివాడా? సర్టిఫికెట్ కొన్నాడా?.

హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరిస్తాం: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్

నిజామాబాద్: తెలంగాణలో హైడ్రా ఆపితే హైదరాబాద్ మరో వయనాడ్ అవుతుందంటూ సంచలన కామెంట్స్ చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. అలాగే, ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం అంటూ హెచ్చరించారు. ఇదే సమయంలో కొండా సురేష్, కేటీఆర్ అంశంపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో హైడ్రా, మూసీ యజ్ఞం ఏదీ ఆగదు. హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరిస్తాం. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే

ఎంతటి వారైనా వదిలిపెట్టం. మా కుటుంబసభ్యులు కబ్జా చేసిన కూల్చేయండి. మూసీ సుందరీకరణపై ఇంకా డీపీఆర్ సిద్ధం కాలేదు. నిధులు ఎలా మళ్లిస్తాం. బీఆర్ఎస్ నేతలు దాదాపు 1500 చెరువులను కబళించారు. మూసీ సుందరీకరణ ప్రారంభానికి ముందే అవినీతి జరుగుతుందంటూ బీఆర్ఎస్ విమర్శలు అవివేకం. ఇప్పుడు జరుగుతుంది మూసీ ప్రక్షాళన మాత్రమే. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తా అన్న హరీష్ రావు మాట తప్పారు. సవాలు విసిరి వెనక్కి తగ్గారు. పదేళ్లలో బీఆర్ఎస్ రుణమాఫీకి ఇచ్చిన సొమ్మెంత.. కాంగ్రెస్ ఇచ్చిన సొమ్మెంతో హరీష్ చెప్పాలి. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పాము.. తొమ్మిదినెలల్లోనే 18 వేల కోట్లు రుణమాఫీని ప్రభుత్వం చేసింది. దీనిపై చర్చకు మేం సిద్ధమే..హరీష్ సిద్ధమా?. ఏడున్నర లక్షలపైగా అప్పుతో బీఆర్ఎస్ - మిగతా 2వ పేజీలో

జానీమాస్టర్‌కు జాతీయ పురస్కారం తాత్కాలిక నిలిపివేత

హైదరాబాద్: నృత్య దర్శకుడు షేక్ జానీ బాషా అలియాస్ జానీమాస్టర్‌కు ప్రకటించిన జాతీయ అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నేషనల్ ఫిల్మ్ అవార్డు సెల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 2022 సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ నృత్య దర్శకుడిగా జానీ ఎంపిక య్యారు. ఈ నెల 8న దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో పురస్కారం అందుకోవాల్సి ఉంది. అయితే తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఓ సహాయ నృత్యదర్శకురాలు ఆయనపై ఇటీవల నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ అభియోగాల నేపథ్యంలో ఆయనకు ప్రకటించిన అవార్డును తాత్కాలికంగా నిలిపివేస్తు న్నట్లు, ఆహ్వానపత్రికను రద్దు చేస్తున్నట్లు సెల్ పేర్కొంది. కాగా పురస్కార కార్యక్రమానికి వెళ్లేందుకు జానీకి న్యాయ స్థానం ఈ నెల 6 – 9 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

దసరాలోపు ఉపాధ్యాయులకు తీపి కబురు: శ్రీధర్‌బాబు

చేవెళ్ల: గత ప్రభుత్వం తెచ్చిన జీవో 317తో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు దసరా పండగ లోపు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందిస్తుందని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ అంశంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపసంఘం త్వరలో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుందన్నారు. శనివారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో చేవెళ్లలో 'తెలంగాణ ప్రజా పాలనలో ఉపాధ్యాయుల పాత్ర' అంశంపై విద్యా సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో నూతన విద్యావిధానం రూపొందించడానికి ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. మేధావులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలు కమిటీ దృష్టికి తెస్తే పరిశీలిస్తుంది. జాతీయ విద్యావిధానాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో - మిగతా 2వ పేజీలో

నవంబరులోపు ఇందిరమ్మ ఇళ్లు..

- మొదటి విడతగా నియోజకవర్గానికి 3500
- గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ లోన్లనూ చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), అక్టోబరు 5: నవంబరు నెలాఖరులోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మొదటి విడతగా ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బ్యాంకు లోన్లను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయా ఇళ్లపై హక్కు పత్రాలను అందజేస్తామని ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న రెవెన్యూ - 2వ పేజీలో

కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తా

- రాహుల్ ఇంటి ముందు నువ్వు దీక్షకు వెళితే..
- నీది.. నీ మామది రాజకీయ మోసాల కుటుంబం..
- రైతుల్ని మోసం చేసినందుకు దీక్ష చేస్తా
- కేసీఆర్‌ది రైతు గుండె అయితే..
- తొమ్మిదన్నరేళ్లు ఆ గుండెను ఫ్రిజ్‌లో పెట్టారా?



హైదరాబాద్, అక్టోబరు 5: రాహుల్‌గాంధీ ఇంటి ముందు.. హరీశ్ రావు ధర్నాకు దిగితే.. అదే రోజున కేసీఆర్ ఇంటి ముందు తాను దీక్షకు దిగుతానంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి ప్రకటించారు. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. ఆ తర్వాత ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదని, పైగా రాహుల్‌గాంధీ ఇంటి ముందు ధర్నా చేస్తామంటే తాము ఊరుకుంటామా అని ప్రశ్నించారు. కేసీఆర్, హరీశ్ రావులది మోసాల కుటుంబమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేసినందుకు - 2వ పేజీలో

నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

సినీ, రాజకీయ ప్రముఖుల సంతాపం

కేపీహెచ్‌బీకాలనీ: ప్రముఖ సినీనటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి(38) గుండెపోటుతో మృతిచెందారు. శుక్రవారం మధ్యాహ్నం ఛాతీలో నొప్పి రావడంతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి ఒంటిగంటకు మరణించారు. రాజేంద్రప్రసాద్ దంపతులకు కుమార్తెతోపాటు కుమారుడు బాలాజీ ఉన్నారు. గాయత్రికి ప్రైవేటు ఉద్యోగి రాజ్‌కుమార్‌తో వివాహం కాగా వారికి కుమార్తె సాయితేజస్వి ఉన్నారు. శనివారం ఉదయం కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్‌లోని ఇందూ విల్లాస్‌లోని రాజేంద్రప్రసాద్ నివాసానికి గాయత్రి భౌతికకాయాన్ని తరలించారు. రాజేంద్రప్రసాద్, ఆయన కుటుంబ సభ్యులను సినీనటులు చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్, సాయికుమార్, దర్శకులు త్రివిక్రమ్, నాగ్‌అశ్విన్, పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు - మిగతా 2వ పేజీలో

నిర్వాసితులను అనాథల్ని చేయం

(మొదటి పేజీ తరువాయి)
తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబ సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన అని తెలిపారు. ఎమర్జెన్సీ తర్వాత జాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి ఢిల్లీలో తన ఇంటిని వెంకటస్వామి ఇచ్చారని, ఇప్పటికి అదే కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఏం చేద్దామో చెప్పండి..

మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇల్లు కోల్పోతున్నవారికి నష్టపరిహారంగా ఏమివ్వాలో అధికారులతో విపక్ష నేతలు తీర్మానం చేయాలని సీఎం రేవంత్ సూచించారు. అదే తీర్మానాన్ని అసెంబ్లీలో చేద్దామని ప్రతిపాదించారు. మూసీలో ఉన్న పేదలను ఆదుకునేందుకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. "ఈటల రాజేందర్, కేటీఆర్, హరీశ్‌రావుకు సూచన చేస్తున్నా. ముగ్గురూ సచివాలయానికి రావాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందామో సూచనలు ఇవ్వాలి. ఇళ్లు ఇద్దామా? ప్రత్యామ్నాయంగా డబ్బులిద్దామా? స్థలాలిద్దామా? చెప్పాలి" అని సీఎం అన్నారు. ఇందుకోసం విపక్ష నేతలతో సమావేశం ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు సూచించారు. చెరువులు, నాలాలు, మూసీ మూసుకుపోతే నీళ్లు ఎక్కడికి పోతాయని ప్రశ్నించారు. విశ్వనగరంలో చెరువులు, కుంటలు, మూసీని కొందరు ధనవంతులు, పేదలు ఆక్రమించుకుంటే పూర్తిగా ఆగమైపోతుందని, నీటి ప్రవాహం నుంచి కాపాడుకోవాల్సిన అవసరముందని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఎవరిపైనా కోపం లేదని, ప్రజలకు మేలు చేయడమే ఎజెండా అని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ సబర్మతి నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టిన వారే.. ఇప్పుడు మూసీనది అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు.

బీఆర్ఎస్ ఖాతాలోని డబ్బు ఇవ్వొచ్చు కదా!

గత ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఒక్క కుటుంబమే రూ.లక్ష కోట్లు మింగిందని సీఎం రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం చేసిన దోపిడీలో పదిశాతం ఖర్చు చేస్తే మూసీ నిర్వాసితుల జీవితాలు బాగుపడతాయన్నారు. బీఆర్ఎస్ బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.1500 కోట్లలో రూ.500 కోట్లు పేదలకు ఇవ్వవచ్చు కదా! అని అన్నారు. కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల భూమి ఉందని, అందులో 500 ఎకరాలు ఇవ్వాలని, జన్వాడలో కేటీఆర్‌కు ఉన్న 50 ఎకరాల్లో సగం ఇస్తే.. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. ఈ ఆస్తులన్నీ దోచుకుంటే వచ్చినవే తప్ప.. తాతల నుంచి వచ్చినవి కాదు కదా? అని అన్నారు. మలక్‌పేట రేసు కోర్సును, అంబర్‌పేటలో పోలీసు అకాడమీని తరలించి వందల ఎకరాల్లో పేదలకు ఇళ్లు కట్టిద్దామని అన్నారు. ఇందుకోసం కమిటీ వేద్దామని ఈటల, కేటీఆర్, పొన్నం ప్రభాకర్‌ను అందులో సభ్యులుగా చేర్చుదామని ప్రతిపాదించారు. పేదోళ్లకు ఏం చేద్దామో ఆలోచిద్దాం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

శనిలా అడ్డుపడుతున్నారు..

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినా అడ్డుపడే శనిలా బీఆర్ఎస్ నేతలు మారారని సీఎం రేవంత్ మండిపడ్డారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన రుణమాఫీ కేవలం రూ.11 వేల కోట్లు కాగా, తాము నెల రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని చెప్పారు. రూ.2 లక్షల పైన రుణం ఉన్న రైతులు.. పై మొత్తాన్ని చెల్లిస్తే మిగతా చెల్లింపులు తాము చేస్తామని తెలిపారు. రైతులెవరూ రోడ్డెక్కొద్దని, సమస్య ఉంటే కలెక్టరేట్‌లో అధికారులను కలవాలని సూచించారు. అధికారం కోల్పోయినవారు విచక్షణారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టుల రీడిజైన్ పేరిట రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కట్టుడు, కూలుడు అన్నీ జరిగాయని, ఇప్పుడుంటే కూలిన ప్రాజెక్టును కట్టుడు పేరుతో మరో రూ.పదివేల కోట్లు దిగమింగేవారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి దగ్గర డిజైన్ చేసిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి ఆదిలాబాద్ జిల్లాకు నీరందిస్తామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారని, కానీ.. చిల్లర పనులతో చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. చిప్పకూడు తింటారని హెచ్చరించారు.

నవంబరులోపు ఇందిరమ్మ ఇళ్లు..

(మొదటి పేజీ తరువాయి)
చట్టంలో మార్పులు చేసి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా, అందరికీ ఆమోదయోగ్యమైన కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని త్వరలోనే తీసుకువస్తామని మంత్రి తెలిపారు. కొత్త ఆర్‌వోఆర్ చట్టం రూపకల్పన, అమలులో ఇబ్బందులను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లా తిరుమలగిరి(సాగర్), రంగారెడ్డి జిల్లా యాచారం మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి శనివారం తిరుమలగిరి(సాగర్) మండలంలో రైతులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తిరుమలగిరి(సాగర్) మండలంలో 4,300 ఎకరాలు సర్వే చేస్తే 1,300 ఎకరాల్లో అనర్హులు పట్టాలు పొందారని వివరించారు. కాగా, డిసెంబరు 9న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇదే మండలంలో సుమారు 4వేల ఎకరాలకు అర్హులైన పేదలందరికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఎల్పీ మాజీ నేత కందూరు జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరై వెళ్తూ మళ్లీ చోరీ

ముగ్గురు మహిళల అరెస్టు... రిమాండ్‌కు తరలింపు

మంచిర్యాలక్రైం: వివిధ దొంగతనాల కేసులో కోర్టులో హాజరయ్యేందుకు వచ్చి తిరిగివెళ్తూ మరోసారి చోరీకి పాల్పడి పోలీసులకు పట్టుబడ్డారు. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్పెట్ గ్రామానికి చెందిన మాసు అన్నపూర్ణ, రాధ, శనిగరం పూలమ్మ అనే ముగ్గురు మహిళలు గతంలో వరంగల్‌లోని మట్టెవాడ, బెల్లంపల్లి వన్‌టౌన్, జమ్మికుంట పోలీసుస్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకి వెళ్లారు. బెల్లంపల్లి వన్‌టౌన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో గత నెల 30న మంచిర్యాల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. తిరిగి వెళ్తూ మంచిర్యాలలోని శ్రీవైష్ణవి జువెల్లరీ షాపులో ఆభరణాలు కొనుగోలుదారులుగా వెళ్లారు. అక్కడ వెండిపట్టీలు చూస్తూ రూ.45వేల విలువైన పది జతలు దొంగిలించారు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి మహిళలు దొంగతనానికి పాల్పడినట్లుగా సీసీపుటేజీ ఆధారంగా గుర్తించారు. ప్రత్యేక బృందంతో ఇస్పెట్ గ్రామానికి వెళ్లి ముగ్గురిని అదుపులోకి తీసుకుని పట్టీలను రికవరీ చేశారు. ఈ మేరకు ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు మీడియాకు వెల్లడించారు.

డిస్కంలను గాడిన పెట్టేందుకే జరిమానాలు

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ టి.శ్రీరంగారావు

సకాలంలో ఏఆర్ఆర్, టారిఫ్ ప్రతిపాదనలు దాఖలు చేయట్లేదని విమర్శ

హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లకు సకాలంలో వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్), టారిఫ్ పిటిషన్లు దాఖలు చేయడం లేదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) చైర్మన్ టి.శ్రీరంగారావు విమర్శించారు. డిస్కంలను దారిలో పెట్టడానికే జరిమానాల విధానం అమల్లోకి తెచ్చామని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈఆర్సీ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుస్థిర ఆర్థిక, సామాజికాభివృద్ధికి ఇంధన రంగం పాత్ర కీలకమన్నారు. కేవలం టారిఫ్‌ను నిర్ణయించడమే ఈఆర్సీ బాధ్యత కాదని... వినియోగదారులందరికీ సరసమైన ధరలో విద్యుత్‌ను అందించడం, నాణ్యమైన విద్యుత్ అందేలా చూడటం కూడా తమ బాధ్యతని పేర్కొన్నారు. డిస్కంల పనితీరును మెరుగుపరచడంతో పాటు వాటిలో ఉన్న లోపాలను సరిచేస్తున్నామన్నారు. విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన అన్ని పిటిషన్లపై సూచనలు, అభిప్రాయాలు తెలియజేయడానికి ఈనెల 11 దాకా గడువిచ్చామని, పిటిషన్లపై అధ్యయనం చేసి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఏఆర్ఆర్ తోపాటు పిటిషన్లపై ఈ నెల 21-25 దాకా బహిరంగ విచారణలు నిర్వహిస్తామన్నారు.

టారిఫ్ అమలును వాయిదా వేయాలి: పరిశ్రమల ప్రతినిధులు

డిస్కంలు ఏఆర్ఆర్, టారిఫ్ ప్రతిపాదనలను ఆలస్యంగా దాఖలు చేసినందున కొత్త టారిఫ్ అమలుకు ఐదు నెలలే గడువు ఉందని... వాటిని విచారణకు స్వీకరించరాదని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు కోరారు. ఏఆర్ఆర్‌పై అభ్యంతరాలు తెలపడానికి గడువు పెంచాలని మరికొందరు విజ్ఞప్తి చేశారు.

కుటుంబాన్ని బలిగొన్న ఆన్‌లైన్ బెట్టింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎడపల్లి మండలం వడ్డాపల్లి గ్రామానికి చెందిన రంగనవేని సురేష్ (53) కిరాణ షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య హేమలత (48), కుమారుడు హరీష్ (25) ఉన్నారు. హరీష్ మధ్యలోనే చదువు మానేసి.. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడ్డాడు. దీని కోసం మొదట తెలిసిన వ్యక్తుల వద్ద రూ.5 లక్షలు అప్పు చేశాడు. దీంతో సురేష్ తనకున్న అర ఎకరం పొలాన్ని ఏడాది క్రితం రూ.12 లక్షలకు విక్రయించి కొడుకు చేసిన రూ.5 లక్షల అప్పు తీర్చాడు. మిగిలిన డబ్బుతో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. సురేష్‌కు బ్యాంకు లావాదేవీలపై అవగాహన లేకపోవడంతో మిగిలిన రూ.7 లక్షలను కొడుకు ఖాతాలో వేశాడు. ఇంటి నిర్మాణానికి ఆ డబ్బు కూడా సరిపోదని తనకున్న ఇంటి స్థలాన్ని తాకట్టు పెట్టి ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ నుంచి మరో రూ.6 లక్షలు అప్పు తీసుకున్నాడు. ఈ డబ్బులను సైతం కొడుకు ఖాతాలోనే వేశాడు. అయితే బెట్టింగ్ వ్యసనాన్ని వీడని హరీష్.. తండ్రి తన ఖాతాలో ఉంచిన రూ.13 లక్షలతో పాటు మరికొందరు వ్యాపారుల వద్ద కూడా రూ.లక్షల్లో అప్పు చేసి బెట్టింగుల్లో పెట్టాడు. ఈ డబ్బంతా బెట్టింగుల్లో పోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. ఇదే సమయంలో అతనికి అప్పులిచ్చిన వ్యాపారులు సురేష్ తన ఇంటి స్థలాన్ని ఫైనాన్స్ సంస్థకు తాకట్టు పెట్టిన విషయాన్ని తెలుసుకుని శుక్రవారం రాత్రి అతని ఇంటికి పెద్దసంఖ్యలో వచ్చారు. వెంటనే తమ బాకీ తీర్చాలని పట్టుబట్టారు. అప్పటి వరకు కొడుకు హరీష్ మళ్లీ అప్పులు చేసిన విషయం సురేష్‌కు తెలియదు. సుమారు రూ.20 లక్షల వరకు బెట్టింగ్‌లో పోగొట్టుకున్నట్టు కొడుకు చెప్పడంతో హతాశుడయ్యాడు. ఏం చేయాలో తెలియక గుండెలవిసేలా రోదించాడు. వారం రోజుల్లో కొడుకు చేసిన అప్పులు తాను తీరుస్తానని అప్పులిచ్చిన వారికి చెప్పి పంపించాడు. ఒకవైపు చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం.. ఇంటి నిర్మాణం ఆగిపోవడం.. ఇంకోవైపు అప్పులిచ్చిన వారి ఒత్తిడితో తీవ్ర మనస్థాపానికి గురైన సురేష్, హేమలత దంపతులు, వారి కొడుకు హరీష్ శుక్రవారం అర్ధరాత్రి తమ ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు.

సీఎంపై పరువునష్టం దావా వేస్తా..

(మొదటి పేజీ తరువాయి)
విషయంలో ఇప్పటివరకు ఊరుకున్నామని, ఇక నుంచి ఊరుకునే ప్రసక్తే లేదని చెప్పారు. తర్వలోనే ముఖ్యమంత్రిపై పరువు నష్టం దావా వేస్తానని ప్రకటించారు. తనపై అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిని కూడా వదిలిపెట్టబోనని, క్షమాపణ చెప్పేదాకా సివిల్, క్రిమినల్ కేసులు వేస్తానని స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో నిర్వహించిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫాంహౌసులు ఉన్నాయంటున్నారని, అవి ఎక్కడున్నాయో సీఎం చెబితే తామే కూలగొడతామని అన్నారు. "రేవంత్‌రెడ్డీ నీ కళ్లు చల్లబడతాయనుకుంటే మావి కూలగొట్టి అక్కడికే ఆపెయ్. పేదవాళ్ల జోలికి మాత్రం వెళ్లకు" అని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో 50 ఏళ్ల క్రితం ఇల్లు కట్టుకున్నవారిని ఆక్రమణదారులు, కబ్జాదారులు అంటున్నారని మండిపడ్డారు.

రెడ్డికుంటలో రేవంత్ ఇల్లు..

కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి సొంత ఇల్లు రెడ్డికుంటలో ఉందని, ఆయన అన్న తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గం చెరువులో ఎఫ్‌టీఎల్‌లో ఉందని కేటీఆర్ ఆరోపించారు. దమ్ముంటే ముందు వాటిని కూలగొట్టి.. తర్వాత పేదోళ్ల వద్దకు రావాలన్నారు. చారాణా రుణమాఫీ చేసి మొత్తం మాఫీ చేశామని ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఫార్మాసిటీ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 14 వేల ఎకరాలు సేకరించామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఊరూరా తిరిగి తాము అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దుచేసి భూములను తిరిగి రైతులకు ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని ఆరోపించారు. ఫార్మాసిటీ పేరును మార్చి ఫోర్త్ సిటీ అని పెట్టారని అన్నారు. వాస్తవానికి అది ఫోర్త్‌సిటీ కాదని, రేవంత్‌రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ అని వ్యాఖ్యానించారు. వాళ్లు రైతులను బెదిరించి అసైన్డ్ భూములను కూడా లాక్కుంటున్నారని ఆరోపించారు. ఫోర్త్ సిటీ పేరుతో చేస్తున్న డ్రామాలపై రైతులు కోర్టులో కేసులు వేయాలని, అందుకు ఒక్కపైసా కూడా ఖర్చు కాకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రియల్ ఎస్టేట్ బ్రోకర్‌ల సీఎం..

రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పని చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో రాష్ట్ర ప్రభుత్వమే పనులు చేస్తదట. కోమటిరెడ్డి నియోజకవర్గంలో కమీషన్లు, కాంట్రాక్టుల కోసం అలైన్‌మెంట్ మార్చి తమ భూములను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు. రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కల్యాణ లక్ష్మికి పైసల్లేవట గానీ.. మూసీలో పోసేందుకు మాత్రం రూ.లక్షా 50 వేల కోట్లు ఉన్నాయట అని విమర్శించారు. అందులో రూ.25 నుంచి 35 వేల కోట్లు నొక్కేసి.. ఢిల్లీకి పంపాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని ఆరోపించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తన ముగ్గురు కొడుకులకు ఫాంహౌసులు ఎక్కడున్నాయో సీఎం వెతికిపెట్టాలన్నారు.

కేటీఆర్ అమెరికాలో చదివాడా? సర్టిఫికెట్ కొన్నాడా?

(మొదటి పేజీ తరువాయి)
మాకు రాష్ట్రాన్ని అప్పగించింది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ చేశాం. కేటీఆర్‌పై కోపంతో కొండా సురేఖ మాట్లాడారు. పీసీసీ సూచనతో వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నారు. మాటల్లో తప్పులు దొర్లాయి కాబట్టి.. సురేఖ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారు. ఈ వివాదానికి తెర లేపిందే కేటీఆర్. యక్తిగతంగా వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదు. కానీ, రఘునందన్ రావు విషయంలో కొండా సురేఖపై దుబాయ్ నుంచి సోషల్ మీడియాలో తప్పుగా పోస్టు చేశారు. దానివల్లే సురేఖ అలా మాట్లాడారు. అయినా అలా మాట్లాడటం సరైంది కాదు కాబట్టి కొండా సురేఖ చెప్పాం. దీంతో, తన మాటలను ఉపసంహరించుకున్నారు. ఆ వివాదానికి ముగింపు పలకాలని సూచించాం. ఎవరు అయినా కోర్టుకు వెళ్ళే హక్కు ఉంటుంది. అందుకే నాగార్జున కూడా వెళ్లి అంటారు. త్వరలో నామినేటెడ్, పార్టీ పదవుల భర్తీ జరుగుతుంది. రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్‌కు తప్పకుండా ప్రాతినిధ్యం దక్కుతుంది. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అవకాశం లభిస్తుంది. నిజామాబాద్ స్మార్ట్ సిటీ జాబితాలో ఉండాల్సిందే. సాంకేతిక అంశాలు అన్నీ అనుకూలంగా ఉన్నా జాబితాలో రాలేదు. కొందరి అసమర్థత వల్ల జాబితాలో రాలేదు. స్మార్ట్ సిటీ జాబితాలో వచ్చేలా ప్రయత్నం చేస్తాం. జిల్లాలో మరో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నా. 2025 నాటికి సీఎంసీ మెడికల్ కళాశాల ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటాం అని కామెంట్స్ చేశారు.

తెలంగాణ బియ్యం కావాలన్న ఫిలిప్పీన్స్

(మొదటి పేజీ తరువాయి)
ప్రాథమికంగా చర్చించారు. తెలంగాణ బియ్యం నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో ధాన్యం రకాలు, బియ్యం నాణ్య తపై వివరించారు. ప్రస్తుతం విదేశాలకు బియ్యం ఎగుమతులపై 10 శాతం సుంకం ఉంది. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న నేపథ్యంలో బియ్యం ఎగుమతులపై సుంకం మినహాయింపుపై రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయించారు. త్వరలో ఫిలిప్పీన్స్‌కు వెళ్లి మరో దఫా చర్చలు జరపనున్నారు. ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చాక బియ్యం ధరపై నిర్ణయం ఉంటుందని పౌరసరఫరాలశాఖ వర్గాల సమాచారం.

కేసీఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తా

(మొదటి పేజీ తరువాయి)
కేటీఆర్ ఫాం హౌస్ దగ్గర తాను దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ప్రజల్ని మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి రాహుల్‌గాంధీ ఇంటి ముందు దీక్ష చేసే హక్కు లేదన్నారు. గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ.. మోసాలు చేయడంలో కేసీఆర్ నెంబర్ 1 అని, ఆయనది రైతు గుండె అంటూ మాట్లాడడం అన్యాయమన్నారు. "కేసీఆర్‌ది రైతు గుండె అయితే ఈ తొమ్మిదిన్నరేళ్లు దాన్ని ఫ్రిజ్‌లో పెట్టి ఉంచారా? ఆయనది రైతు గుండె అయితే మల్లన్నసాగర్ రైతులను పోలీసులతో కొట్టించినప్పుడు ఏమయ్యాడు? ఖమ్మం రైతులకు బేడీలు వేసినప్పుడు ఏమైంది కేసీఆర్ గుండె? మీకు విచిత్రమైన గుండెలు ఉన్నాయి హరీశ్‌రావ్..!" అంటూ ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబినందువల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయిందన్నారు. కేసీఆర్ రైతుల్ని మోసం చేస్తే.. కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి.. వారికి ఏకకాలంలో రుణమాఫీ చేశారని కొనియాడారు. తమ పాలనలో లోపాలుంటే సరిదిద్దుకుంటామని చెప్పారు. తమను రాష్ట్రంలో తిరగనివ్వకుండా ఆపే దమ్ము కేటీఆర్‌కుగానీ, హరీశ్‌కు గానీ లేదన్నారు.

బీఆర్ఎస్ వల్లే రుణమాఫీలో ఆలస్యం

"హరీశ్ రావ్.. రుణమాఫీపై చర్చకు సిద్ధమా? మీ వైపు నుంచి కేసీఆర్, నువ్వు.. కేటీఆర్‌లు వస్తే.. మా వైపు నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు వస్తరు. కేసీఆర్ రాకుండా.. ఎల్లిగాడు, మల్లిగాడు వస్తడంటే కుదరదు. నేను సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పిస్త.. నువ్వు కేసీఆర్‌ను ఒప్పించు. రుణమాఫీపైన రైతులతో చర్చ చేద్దాం రా..! " అంటూ జగ్గారెడ్డి సవాల్ విసిరారు. ఈ చర్చ సిద్దిపేటలో పెట్టినా సిద్ధమేనన్నారు. అసలు రుణమాఫీపై చర్చకు కేసీఆర్‌ను ఒప్పించే కెపాసిటీ హరీశ్ రావుకు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేదన్నట్లుగా హరీశ్ రావు పదే పదే మాట్లాడుతున్నాడని, కానీ సోనియా, రాహుల్‌గాంధీలు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు నెలలోనే సీఎం రేవంత్ ప్రభుత్వం రూ.18 వేల కోట్ల మేరకు రైతుల రుణాలను మాఫీ చేసిందన్నారు. మరో రూ. 12 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉన్నా.. అది చిన్నచిన్న సమస్యలతోనే ఆగిందన్నారు. అది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగానే ఆలస్యమవుతోందన్నారు. సమస్య కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర లేదని, బ్యాంకుల వద్ద ఉందన్నారు.

పబ్లిసిటీలో మేం ఫెయిల్.. మీరు పాస్!

ఆర్థికశాఖను దివాళా తీయించి రూ.7 లక్షల కోట్ల మేరకు అప్పులు మిగిల్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఇన్ని అప్పులున్నా కూడా రైతులకు రూ.18 వేల కోట్ల మేరకు రుణాలను మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లో ఏకకాలంలో రూ.2 లక్షల చొప్పున రైతులకు రుణమాఫీ చేసిందని చెప్పారు.

దసరాలోపు ఉపాధ్యాయులకు తీపి కబురు: శ్రీధర్‌బాబు

(మొదటి పేజీ తరువాయి)
దీనిపై లోతైన అధ్యయనం జరగాల్సి ఉంది. ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు ఎందుకు ఆకర్షితులవుతున్నారో ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలి' అని తెలిపారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు, డీఏ పెంపు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలువురు కోరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. సదస్సులో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, భీంభరత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు సౌదీ బాధితుడి కృతజ్ఞతలు

(మొదటి పేజీ తరువాయి)
మాధ్యమాల్లో వైరల్ అయింది. స్పందించిన సీఎం అతడిని కాపాడాలని అధికారులను ఆదేశించారు. జీఏడీ అధికారులు కువైట్, సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు, దిల్లీలోని విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి నాందేవ్‌కు విముక్తి కలిగించారు. రవి తన కుటుంబసభ్యులతోపాటు ఎండీసీ ఛైర్మన్ అనిల్‌కుమార్, కాంగ్రెస్ ప్రవాస విభాగం నేతలు భీంరెడ్డి, స్వదేశ్, దేవేందర్, శ్రీనివాస్‌రావులతో సీఎంను కలిసి ఉపాధి కల్పించాలని కోరారు.

నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గుండెపోటుతో మృతి

(మొదటి పేజీ తరువాయి)
పరామర్శించారు. మీడియాతో చిరంజీవి మాట్లాడుతూ.. 'నా పిల్లలు, రాజేంద్రప్రసాద్ పిల్లలు కలిసి పెరిగారు. మా కుటుంబాలు ఎప్పుడు కలిసినా వారి ఎదుగుదల గురించే మాట్లాడుకునేవాళ్లం. గాయత్రి అకాల మరణం నన్ను కలిచివేసింది. అందరినీ నవ్వించే రాజేంద్రప్రసాద్ ఇంట్లో విషాదం చోటుచేసుకోవడం బాధాకరం' అని ఆవేదన వ్యక్తంచేశారు. గాయత్రి అంత్యక్రియలు కేపీహెచ్‌బీలోని కైలాసవాసంలో ఆదివారం నిర్వహిస్తారు.

బిఆర్ఎస్ హయాంలో కుంటుపడిన అభివృద్ధి

రైతుల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయం

కాంగ్రెస్ రైతుల పక్షపాతి

గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో మంత్రి సీతక్క

ఎల్బీనగర్, (వాయిస్ టుడే): రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటాసింగారంలోని మార్కెట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, సత్యనారాయణ, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్ గుప్త, ఎగ్గె మల్లేశం, టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని విమర్శించారు. కొత్తపేటలో కొనసాగుతున్న గడ్డిఅన్నారం మార్కెట్ ను తరలించి వేలాదిమంది రైతుల పుట్టగొట్టారని ఆరోపించారు. గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌ను తాత్కాలికంగా బాటసింగారంలో ఏర్పాటుచేసి నాటి ప్రభుత్వం నెలకు 70 లక్షల రూపాయల అద్దెను చెల్లించేలా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు

తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతు పక్షమేనని అన్నారు. నూతన పాలకవర్గం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

అన్ని హంగులతో మార్కెట్ ను నిర్మస్తాం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

కోట్లాది రూపాయలతో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ, సహకారాలతో నిర్మిస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. కొత్తపేటలో కొనసాగుతున్న గడ్డిఅన్నారం మార్కెట్ ను నాటి ప్రభుత్వం అక్కడి నుండి తరలించి కోహెడలో అన్ని హంగులతో నిర్మాణాలు చేపడతామని కల్లబొల్లి హామీలు ఇచ్చిన కెసిఆర్ ఆ దిశగా చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ఆనాటి ముసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్‌ను కోట్లాది రూపాయలతో నిర్మిస్తామని హామీనిచ్చారని, ఆ హామీని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. నూతన పాలకవర్గం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, మార్కెట్ కమిటీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

మార్కెట్ నిర్మాణానికి కృషి: ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

గడ్డి అన్నారం మార్కెట్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నూతన పాలకవర్గం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి కృషి చేస్తూ వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం అతిథులను శాలువలు, జ్ఞాపికతలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భాస్కరాచారి, డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, దోమలపల్లి అంజయ్య, మేకం లక్ష్మి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, చుంచు నర్సింహ, చిల్కూరి మచ్చేంద్రారెడ్డి, మేగావత్ గణేష్, కులపాటి నవరాజ్, బండి మధుసూదన్ రావు, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎండీ అబ్దుల్ ఇబ్రహీం, జిన్నం వెంకటేశ్వర్లు, చామ కృష్ణారెడ్డి, ఎక్స్ అఫిషియో మెంబర్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కార్తికేయ జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో గల కండర క్షీణిత వ్యాధి బాధితులకు బీహెచ్ఈఎల్ ఓల్డ్ యంఐజి కి చెందిన చంద్రశేఖర్ మాధురి దంపతులు తమ కుమారుడు చిరంజీవి కార్తికేయ మొదటి పుట్టిన రోజు సందర్భంగా పది మందికి ఒక నెలకు సరిపోయే 10 కిలోల బియ్యం కందిపప్పు నూనె చెక్కరి టీ పొడి సబ్బులు కొబ్బరి నూనె తదితర నిత్యావసరాలుతో పాటు ఒక్కొక్కరికి 500 చొప్పున నగదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మా బాబు పుట్టిన రోజు నాడు ఒక పది మందికి సహాయం చేసే భాగ్యం కలిగింది అని కార్తీకేయ కుటుంబ సభ్యులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో టియండిఎ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సునీత, దళిత సైన్యం జాతీయ మహిళా అధ్యక్షురాలు పద్మాంజలి ముదిగొండ,వాలంటీర్లు సాయిలు, బాపూ వెంకన్న,సాజిత్, రమేష్,మణికంఠ పాల్గొన్నారు.

ఇరవై గిన్నిస్ ప్రపంచ రికార్డులను నెలకొల్పిన గీతం పూర్వ విద్యార్థిని

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరుద: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016–20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు మరో మూడు (18, 19, 20వ) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర స%–%ష్టించారు. 3,400 ఒరిగామి నెమళ్లు, 4,400 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల

చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు మునుపు, శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్ లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, కుక్కలు, రాక్షస బల్లులు.. మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవేకాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్స్, పది యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 20 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు

కోడూరి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 5 (వాయిస్ టుడే) తెలంగాణలో అతిపెద్ద గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటసింగారంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ప్రమాణ స్వీకారం చేసిన చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరచారి, పాలకవర్గాని కలిసి అభినందనలు తెలిపిన, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అభినందనలు తెలిపిన ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకొండ కృష్ణ, ప్రభు, శివ, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తన అనుచరులతో భారీ ర్యాలీగా ప్రమాణ స్వీకారానికి బయలు దేరిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ జైపాల్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారంలో శనివారం జరిగిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి ఎల్బీనగర్ లోని మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడినుండి భారీ ర్యాలీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బాటసింగారంలోని పాలకవర్గ ప్రమాణ స్వీకార ప్రాంగణానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా పన్యాల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. అదేవిధంగా కమిషన్ ఏజెంట్లు, వ్యాపారుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. తనపై నమ్మకం ఉంచి తనను మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులకు పన్యాల జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మైనార్టీ నాయకులు జానిమియా, జేబీ.గౌడ్, అజయ్, భాను, ఇంతియజ్, అస్లాం, భాను, అరుణ్ అంబేద్కర్, వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్, సూర్య, నరేందర్, మలేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పిర్జాదిగుడా కార్పొరేషన్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 05 మేడిపల్లి : రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పిర్జాదిగూడలో మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కంజుల సుగుణ రెడ్డి, ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శోభా రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అచ్చిని నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శులు తిరుమల్ రెడ్డి, కూరపాటి విజయ్, మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగారం కౌన్సిలర్ లక్ష్మీ, గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ అమరం సరస్వతి, రాష్ట్ర అధికార ప్రతినిధి సరితా రావు,రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షుడు చిత్తరంజన్ రెడ్డి, పీర్జాదిగుడా కార్పొరేషన్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, సీనియర్ నాయకురాలు రాణి, సుధాకర్, తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతి వేడుకలు

అగ్రసేన్ మహారాజ్ 5148వ చారిత్రాత్మక జయంతిని పురస్కరించుకుని ఆయన సేవ, సాధికారత వారసత్వానికి నిదర్శనంగా తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్.డాక్టర్ జితేందర్ (IPS)తో పాటు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా (IAS), ఉమెన్ సేఫ్టీ వింగ్ DGP CID శిఖా గోయెల్ (IPS)లతో పాటు సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ (IPS) ఈ వేడుకలను స్మరించుకుంటూ.. "అగర్వాల్ సమాజ్..అగ్రసేన్ మహారాజ్ బోధనలను పాటిస్తూ తెలంగాణ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఈ సమాజం అనేక సామాజిక సేవలు చేస్తోందని, వైద్య కార్యక్రమాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇలా విభిన్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. హాజరైన మనోహర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సపాన దేవ్, ప్రకాష్ రావు, మాణిక్ ప్రభు, తదితరులు.

జలమండలి అధికారి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరువు డివిజన్ పరిధిలోని శాంతి నగర్, సీతారామపురం, జే.పి కాలనీ,చైతన్య నగర్ కాలనీలలో సుషి మందిర్ కాలనీ బండ్లగూడ డ్రైనేజీ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని, దానివల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సుమారు 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జలమండలి అధికారి శ్రీ అశోక్ రెడ్డి కార్యాలయంలో కలవడం జరిగింది. పటాన్చెరువు డివిజన్ పరిధిలోని కాలనీలలోని డ్రైనేజీ సమస్యలను వివరిస్తూ ప్రజల సమస్యలు తీర్చేందుకు, అభివృద్ధి పనులు జరిగేందుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. గత రెండు నెలల క్రింద ఇదే విషయమై అశోక్ రెడ్డి ని కలవగా, నిధులు లేవని 2 నెలల తర్వాత కలవాలని చెప్పడం జరిగిందని కార్పొరేటర్ గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం కూడా అంత నిధులు లేవని, ఎక్కువ సమస్యాత్మకంగా ఉన్న ఒకటి, రెండు సమస్యలను పరిష్కరించేలా ప్రణాళిక,వ్యయం సిద్ధం చేస్తే త్వరలో కొంత నిధులు మంజూరు చేస్తామని జలమండలి అధికారి అశోక్ రెడ్డి చెప్పడం జరిగింది. ముందుగా కొన్ని పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, కానీ పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని దాని వల్ల పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దెబ్బతిన్న డ్రెయినేజీల పునరుద్ధరణ కొరకు దాదాపు 3 కోట్ల రూపాయల వరకు నిధులు అవసరమైతాయని, కానీ నిధులు లేనందున కొన్ని అర్జెంట్ ఉన్న పనులు మాత్రమే పూర్తి చేయాలని కొంత నిధులు మంజూరు చేస్తామని చెప్పడం బాదాకరమని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డివిజన్ పరిధులలోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి దృష్టి సారించాలని, ఇలా నిధులు లేవని అభివృద్ధి పనులను గాలికి వదిలేస్తే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మూసీ నది ప్రక్షాళనపై చర్చిద్దాం..సహకరిద్దాం

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఎల్బీనగర్, వాయిస్ టుడే మూసీ ప్రక్షాళనపై చర్చించి.. రైతులకు సహకరిద్దామని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మూసీ నది ప్రక్షాళనపై సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కార్యక్రమంపై ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంత రైతులతో ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, టీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, రోడ్డు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూసీ ప్రక్షాళన చేస్తామని తెలిపారు. ప్రజల మీద భారం పడకుండా చూస్తామని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మూసీనదిలో మంచినీటిని తీసుకురావాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళన గురించి సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమంపై ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కావడం శుభ పరిణామమని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. మూసీనది ప్రక్షాళన తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా మూసీ మురికి కూపంగా తయారైందని మండిపడ్డారు. హైదరాబాద్ మహా నగర భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న మూసీ ప్రక్షాళన కోసం రైతులు సహకరించాలని కోరారు. మూసీ ప్రక్షాళన గురించి బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తలోమాట మాట్లాడుతూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని అన్నారు. కాలకూట విషంలా మారి మానవాళి మనుగడకే ప్రమాదంగా పరిణమించిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాలు దోమలకు అడ్డాగా మారాయని, దీనివల్ల ప్రజలు రోగాల్లో పడిన పడుతున్నారని అన్నారు. మూసీ నది కాలుష్యంతో జల జీవాలు దాదాపు అంతరించిపోగా పశు సంపద కూడా క్రమేపీ కనుమరుగవుతోందని తెలిపారు. ఈ నీళ్లు తాగిన పశువులు సూడి నిలవక వట్టి పోతున్నాయని, ఈ పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నది కాలుష్యంతో ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఈ నది పైకి ఆహ్లాదం, లోపల కాలకూట విషంగా మారిందన్నారు. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పరవళ్లు తొక్కి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని భువనగిరి, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట, నార్కెట్‌పల్లి, అడ్డగూడూరు, శాలిగౌరారం, జాజిరెడ్డిగూడెం మండలాల్లో పచ్చని పంటలతో, జలచరాలతో స్వచ్ఛమైన గాలి, వాతావరణంలో కళకళలాడిన మూసీ నది పరివాహక ప్రాంతాలు నేడు శవాఘారాలు అవుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ముక్కుపుటలదిరే దుర్గంధం, దుర్వాసనలు. ఈ ప్రాంతాల్లో ప్రస్తుతం కాలుష్యనీటి కారణంగా వరి పంట దిగుబడి తగ్గిపోయిందని తెలిపారు. ఆ పండిన పంట సైతం రంగు మారి, తాలు రూపంలో బరువు తక్కువగా పండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తేనే రాబోయే తరాలకు మేలు చేసినవారమవుతారని, లేదంటే భవిష్యత్తు తరాలకు అన్యాయం చేసినవారవుతారని అన్నారు. మూసీనది 5.5 టి.ఎం.సీల నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన మూసీ ప్రక్షాళనను ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి ప్రక్షాళన అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే రైతుల సహకారం అవసరం, మీ అందరూ నడుంబిగించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతన్నలను కోరారు. ఈ కార్యక్రమంలో బంద్రు శోభారాణి, డిసిసి అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, శంకర్ నాయక్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి మంచి ప్రమాణాలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి రావాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

జీవీకే ఎడ్యుటెక్ ఆన్యువల్ మీట్ లో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్రావుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే

అంబర్పేట:- అక్టోబర్ 5బీ(వాయిస్ టూ డే) ప్రతి విద్యార్థి మంచి ప్రమాణాలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి రావాలని అంబర్పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. జీవీకే ఎడ్యుటెక్ సంస్థ డైరెక్టర్ గుండాల విద్యా కుమార్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ధృవ ఎలైట్లో ఆన్యువల్ మీట్ జరిగింది. దీనికి బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, సినీ నటి కవిత, మోటివేటర్ డా.హరికృష్ణ, అజయ్ మిశ్ర, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి తదితరులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో ఎంబీబీఎస్ వైద్య విద్యను అందిస్తున్న జీవీకే ఎడ్యుకేట్ సంస్థ డైరెక్టర్ గుండాల వైద్యకుమార్ను అభినందించారు. ఎంతో మంది విద్యార్థులను అబ్రాడ్లో డాక్టర్ కోర్సు చదివించడానికి పంపిస్తుస్తూ చాలా మందిని డాక్టర్లుగా తయారు చేస్తున్నదని పేర్కొన్నారు. జీవీకే చేస్తున్న కృషిని వకులాభరణం కృష్ణమోహన్రావు కూడా అభినందించారు. అనంతరం దిగ్విజయంగా వైద్య విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.హరి, మిస్ ఇండియా-2021 డా. స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మూసి ప్రక్షాళన చేద్దాం.. అందరు చేయూతనిచ్చి.. కలిసి రండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మూసినదీ కలుషితమైందని దానిని ప్రక్షాళన చేద్దాం.. అందరు చేయూతనిచ్చి కలిసి రండని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. హైదరాబాద్ నాగోల్ లోని శుభం గార్డెన్స్ ఏర్పాటు చేసిన మూసి ప్రక్షాళన చేద్దాం అనే కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రైతుల తో కలసి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వికారాబాద్ వద్ద అనంతగిరి కొండల్లో పుట్టి హైదరాబాద్ నగరం మధ్య నుండి వెళ్తున్న మూసీ కృష్ణానది ఉపనదని, ఒకప్పుడు హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి ప్రజల దాహార్తి తీర్చిన మూసి,1980వ దశకం నుండి హైదరాబాద్లో పారిశ్రామిక అభివృద్ధితో మురికి కూపంలా మారిందన్నారు. ఈ మురికి జీవితాలు అనుభవిస్తున్న సుమారు 25 లక్షల మందికి శనివారంరోజు వెలుగులు నింపేలా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.మూసి చీకట్లో బతుకుతున్న పేద ప్రజల' ఆశాకిరణం రేవంత్ రెడ్డి అని, మీకు మాత్రం అద్దాల మేడలలో, ఫామ్ హౌస్లలో లగ్జరీ జీవితం కావాలన్నారు.పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు మాత్రం మూసి ఒడ్డున దోమలు, రోగాలతో బ్రతకాల అని,మీరు ఒక్కరోజు మీ గడీలను వదిలి మూసి పరిసరాల్లో బ్రతకగలరా అని ఆయన హెద్దేవ చేశారు. మూసి నిర్వాసితులకు ఇల్లు ఇచ్చి మంచి జీవితాలు ప్రసాదించాలని ఈ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ తెచ్చిందే బి ఆర్ ఎస్ అని,మూసీలో అక్రమ కట్టడాలను కూల్చాలి అన్నదే బి ఆర్ ఎస్ అని అన్నారు. పేద ప్రజల ఓట్లు కావాలి కానీ వాళ్ళ జీవితాలు మాత్రం మార్చాలన్న ఉద్దేశం లేని దొరల మనస్తత్వం మీదన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి చేస్తున్న మంచిపనికి మీరందరూ అడ్డు తగలడం పేదల జీవితాలపై మీకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని,ఇంకా మూసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే పేదల ఉసురు తగిలి పోతారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

సంక్షేమ హాస్టల్స్, గురుకులాలలో వున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్:- అక్టోబర్ 05బీ(వాయిస్ టూ డే): తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు, సొంతభవనాలు వర్కర్ల పెండింగ్ జీతాలు ఇలా అనేక అంశాలపై చర్చించి వెంటనే రిలీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసాకు బాటలు వెయ్యాలని కలవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరల మహేష్ కుమార్ హైదరాబాద్ ఇన్చార్జి మేడి నాగరాజు రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి అరుణ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎలిజబెత్, ఉష పూజ, తదితరులు పాల్గొన్నారు.

1950లో రాష్ట్రపతి జరి చేసిన ఆర్డర్‌ను రద్దు చేయాలి

మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు

బషీర్ బాగ్ : సెప్టెంబర్ 05 (వాయిస్ టుడే) రాజ్యాంగం లోని మౌలిక లక్ష్యాలకు విరుద్ధంగా ఉన్న 10 ఆగస్టు 1950 రాష్ట్రపతి జారి చేసిన ఆర్డర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేసిన మధ్యప్రదేశ్ విశ్రాంత అదనపు డీజీపీ డాక్టర్ కూచిపూడి బాబురావు. ఈ మేరకు వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రధాన కార్యదర్శి డి రాధా మాద్యు అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో దళిత క్రైస్తవులను షెడ్యూల్ కులాల జాబితాలొ చేర్చాలని సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బాబురావు మాట్లాడుతూ... రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. కానీ 1950 రాష్ట్రపతి జా రిచేసిన ఆర్డర్ ద్వారా దళితుల హక్కుల దుర్వినియోగం జరిగిందన్నారు.ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ నియామాకాల్లో మతం, కులం, జాతి, జన్మస్థలం వంటి అంశాల ఆధారంగా నియమాకాలను నిరాకరించరాదని రాజ్యాంగం స్పష్టం చేసింద న్నారు. అలాంటప్పుడు ఈ ఆర్డర్ ను తక్షణమే ఎత్తివేయాలన్నారు. దళితులకు మత స్వేచ్ఛను కల్పించి ఉద్యోగ, విద్యా, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిత్యం పెంచాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ స్థాయి అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు తెలుపుతున్నామని క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. దళిత క్రైస్తవులను అంటరాని వారిగా చూస్తే వారికి ప్రత్యేక దేశం ఇవ్వాలని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధు సత్యనాద్,బిషప్ సింగం, పులు గుజ్జు సురేష్, ముల్కల భాస్కర్,డా. ఎడ్వర్డ్ షామ్యూల్,బ్రదర్ సుధాకర్, స్వరూప, లీల, రేపాక ఇరేనా రోజ్, సునీత, శాంతి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సితక్క , భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులతో కలిసి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కరచారి, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నాయకులు, హయత్ నగర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ ముత్యాల రాజశేఖర్ రావు

- ఇబ్రహీంపట్నం (వాయిస్ టుడే)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే సక్రమంగా జరగాలి

భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి,):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు యొక్క సర్వే కార్యక్రమమును నేడు గౌరవ చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక 15వ వార్డ్ అర్బన్ కాలనీ యందు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి సర్వే చేయుచున్న వివరములను సంబందిత పురపాలక సంఘ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ తమ నివాసాలలో అందుబాటులో యుండి మీ యొక్క ఆధార్ కార్డులు వివరములు కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉంటే మీ యొక్క ఫోటో కూడా తీసుకోవడం జరుగును. కావున ఇంటికి వచ్చు అధికారులకు పూర్తి సమాచారమును అందజేసి మాకు సహకరించగలరని కోరుచున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామాంజుల రెడ్డి గౌరవ వార్డు సభ్యుల నాజియా రెహమాన్ జహంగీర్ గారు, కాంగ్రెస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్.మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ మాతగా దర్శనమిచ్చిన అమ్మవారు

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: కాజీపేట విష్ణుపురి శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడవ రోజు అన్నపూర్ణ మాతగా దర్శమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక లలిత పారాయణం దేవి పారాయణం పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక కుంకుమ పూజలు విశేష రీతుల్లో పూజలు మరియు మూలమంత్ర హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ అన్నదానం జరిగింది.

నూతనంగా ఎన్నికైన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరచారిలకు శుభాకాంక్షలు తెలియజేసిన, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, యంపల్ల సుధాకర్ రెడ్డి తదితరులు.

- వాయిస్ టుడే: (అక్టోబర్ 5) యాచారం

10 నాణాలు చలామణిలో ఉన్నాయి

ఎస్ బి ఐ జిఎం ప్రకాష్ చంద్ర భరోరు

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 05: పది రూపాయల నాణాలు చలామణిలో ఉన్నాయని ఈ విషయంలో వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మరాదని భారతీయ స్టేట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ (నెట్వర్క్ టు) ప్రకాష్ చంద్ర బరోర్ అన్నారు. శనివారం వరంగల్ రోడ్ లోని భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రధాన శాఖలో పది రూపాయల నాణాల చలామణిపై బ్యాంక్ డీజీఎం గన్ షామ్ సోలంకి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో జిఎం ప్రకాష్ చంద్ర బరోర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ తయారుచేసిన పది రూపాయల నాని చలామణిలో ఉన్నప్పటికీ కొందరు ప్రజల్లో తప్పుడు ప్రచారంతో అయోమయం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తారు.. భారతీయ కరెన్సీ కి చెందిన అన్ని రూపాయలు, నాణేలు చెల్లుబాటులో ఉన్నాయి ఉన్నాయని అయినప్పటికీ ?10 నాని చెల్లుబాటు కావడం లేదంటూ దేశంలో చిన్న వ్యాపారులు విస్తృత దుష్ప్రచారం జరగడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ స్థాయి చిన్న వ్యాపారులు 10 రూపాయల నాణెం చలామణి అవడం లేదని దుష్ప్రచారాన్ని నమ్ముతుండడంతో పరిస్థితి ఇలా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పది రూపాయల నాణెం చెల్లుబాటులేవని ఎవరైనా దుష్ప్రచారం చేస్తే భారతీయ రిజర్వ్ బ్యాంకును అవమానించినట్లుగా అగౌరపరిచినట్లుగా భావించాల్సి వస్తుందని విషయాన్ని ప్రతి దేశ పౌరులు గుర్తించాలని కోరారు.. పది రూపాయల నాణాలు తమ రోజువారి వ్యాపారం కార్యకలాపాల్లో సజావుగా వినియోగించుకోవచ్చని. చిన్న వ్యాపారాలు, పేద, దిగు మధ్యతరగతి వర్గాల రోజువారి కార్యక్రమాల్లో పది రూపాయల కీలకమైంది అన్నారు... పది రూపాయలు నాను చలామణిలో ఉందనే విషయాన్ని గ్రామీణ స్థాయి నుంచి నగర స్థాయి వరకు చిన్న మధ్యతరగతి వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు గుర్తించుకొని చలమని చేసుకోవాలని ఎస్బిఐ జిఎం ప్రకాష్ చంద్ర భారోర్ ప్రజలను కోరారు.. ప్రజలకు అవసరమైన పది రూపాయల నాణేలు సమీప భారతీయ స్టేట్ బ్యాంకులో పొందువచ్చని జిఎం ప్రకాష్ చంద్ర బరూర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ జిఎం (నెట్వర్క్ వన్)-రవికుమార్ వర్మ, వరంగల్ ప్రధాని శాఖ మేనేజర్ డిఎస్ నరేంద్ర కుమార్, ఏజీఎంఎస్ జి.శంకర్, అబ్దుల్ రెహమాన్, వరంగల్ సర్కిల్ అభివృద్ధి అధికారి జితేంద్ర కుమార్ శర్మ , బ్యాంక్ అధికారులు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 05 : గ్రేటర్ వరంగల్ 42 వ డివిజన్ రంగశాయిపేటలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు శనివారం శాకాంబరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 108 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూజ, మంగళహారతి, పవళింపు సేవలతో అమ్మవారిని కొలిచారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ బోలుగొడ్డు సారయ్య, మహిళా భక్తులు, యువకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడి మృతి

వాయిస్ టుడే, కాజీపేట: భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు, భవాని నగర్ మాజీ వ్యవస్థాపక అధ్యక్షుడు భైరి శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. కాజీపేట 47వ డివిజన్ కు చెందిన భైరి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీలో మూడు దశాబ్దాలు పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరి కాజీపేటలో పార్టీ బలోపేతానికి కృషిచేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి నమ్మినబంటుగా పేరు తెచ్చుకున్న భారి శ్రీనివాస్ గతంలో ఉన్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ప్రతీ ఎన్నికల్లో కడియం గెలుపుకు కష్టపడి పనిచేశారు. భైరి శ్రీనివాస్ మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ సీనియర్ నాయకుడు సందెల విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో భవాని నగర్ కమిటీసభ్యులు ఎల్లయ్య, ఏకాంబరం, మాచర్ల శేఖర్, మల్లయ్య, వక్కల వెంకటయ్య, చిర్ర గోవర్ధన్, సతీష్, వక్కల కుమార్, శంకర్, ప్రకాష్, మేక రాజు, రమేష్, రాజేష్ యూత్ సభ్యులు సుమన్ శివరాం, హేమంత్, శ్రీకాంత్, కరీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వయసుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలు

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 5 వయసుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలు మనదేశంలో రాష్ట్రంలో జిల్లాలో చట్టాలు ఆమోదించడానికి ఏండ్ల తరబడి పోరాటాలు చేయాలి కానీ ఉల్లంఘనలకు క్షణాలు చాలు. నేరస్తులు దాడులు, అత్యాచారాలకు తెగబడుతూనే ఉన్నారు. నెలల పసికందా? మైనరా? గర్భవతా? వృద్ధురాలా? ఇలాంటివేమీ పట్టవు. ఐదు నిమిషాల కోరిక కోసం క్రూరంగా మారుతున్నారు. ఇది లైంగికానందమే కాదని, ఎదుటి మనిషి నిస్సహాయంగా ఉంటే హింసించే శాడిస్టిక్ ప్లెజర్ అని సైకాలజిస్టులు చెబుతున్నారు.

రంగలీలా మైదానాన్ని పరిశీలించిన వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 05: దసరా పర్వదినం సందర్భంగా నగరంలోని ఉర్సు రంగలీలా మైదానం లో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా నాడు ప్రతి ఏటా భారీ ఎత్తున రావణ వధ దసరా ఉత్సవాలను నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారంనాడు వరంగల్ ఎసిపి నంది రామ్ నాయక్, ట్రాఫిక్ సిఐ రామకృష్ణ మిల్స్ కాలనీ ఎస్సై సురేష్ రావణ వధ మైదానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భారీ వాహనాలు ఫోర్ వీలర్ కార్లు మొదలైనవి ట్రాఫిక్ సిబ్బంది ఏర్పాటుచేసిన పాయింట్లలోనే పార్కింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న , సహకోశాధికారి శివమూర్తి ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్, గోనె రాంప్రసాద్ మరియు ఉపాధ్యక్షులు కార్యదర్శిలు సహాయ కార్యదర్శిలు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమత విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనం గా బతుకమ్మ వేడుక

తొర్రూర్ అక్టోబర్ 05 వాయిస్ టూడే: సమత విద్యా సంస్థల ఆధ్వర్యం లో సమత డిగ్రీ,పిజీ కళాశాల ఆవరణ లో శనివారం బతుకమ్మ ఉత్సవం ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా విచ్చేసిన విద్యా సంస్థల కరస్పాండెంట్ కోట రఘునాథరెడ్డి మాట్లాడుతూ.,బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీకాని వారు పేర్కొన్నారు.బతుకమ్మ పాటల లో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు పోరాటాలు దాగి ఉన్నాయని వారు తెలియ చేశారు.అంతే కాకుండ తెలంగాణ-సంస్కృతి,సాంప్రదాయాల ను రక్షించి ముందు తరాల కు అందించ వలసిన బాధ్యత నేటి విద్యార్థుల మీద ఉందని వారు తెలియ జేశారు.కార్యక్రమం లో ఆయా కళాశాల ల ప్రిన్సిపాల్ లు,వెంకన్న,రవీందర్,నవీన్,చంద్రబాన్,అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులుపాల్గొన్నారు.

క్షనికావేశంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి

తొర్రూర్ అక్టోబర్ 05 వాయిస్ టూడే: నెల్లికుదురు మండలం స్థానిక గ్రామాని కి చెందిన బచ్చు సాకేత్,వయస్సు 22 సం.లు,గత 6 నెలల నుండి ఓ ప్రైవేట్ కంపెనీ లో సాఫ్ట్ వెర్ ఉద్యోగం చేస్తున్నాడు, ఉద్యోగం లో ఒత్తిడి తట్టు కోలేక మనస్తాపం తో క్షనికావేశం లో నిన్న రాత్రి పడుకున్న తరువాత ఇంట్లో ఫ్యాన్ కు చీర తో ఉరి వేసు కొని ఆత్మహత్య కు పాల్పడిన్నాడు. మృతుని తండ్రి శంకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేస్ నమోదు చేయనైనది.సిహెచ్ రమేష్ బాబు-ఎస్ఐ నెల్లికుదురు.

మానుకోట జిల్లా జాయింట్ సెక్రెటరీ గండి మురళిగౌడ్ కు నియామక నియామక పత్రం అంద జేసిన జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్

తొర్రూర్ అక్టోబర్ 05 వాయిస్ టూడే: అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశం లో కేసముద్రం మండలాని కి చెందిన గండి మురళిగౌడ్ కి జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం మహబూబాబాద్ జిల్లా సిబిసి జిల్లా జాయింట్ సెక్రటరీ గా నియమిస్తూ పత్రిక ప్రకటన లు తెలిపి ఉత్తర్వులు జారీ చేసిన జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్,ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ.,విద్య,వైద్యం ఆరోగ్యం పాలు సమస్య ల పై స్పందించి విద్యార్థుల కు,ప్రజల కు న్యాయం చేయాలని కమిటీ సభ్యుల కు పిలుపు నిచ్చారు.ఈ సందర్భం గా గండి మురళిగౌడ్ మాట్లాడుతూ.,నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ కమిటీ సభ్యుల కు ప్రత్యేక అభినందన లు తెలియ జేయడం జరిగింది.

కివి పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 05: అండర్ రైల్వే గేట్ లోని కివి పబ్లిక్ స్కూల్ నందు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మను కోలుస్తూ ఆట పాటల ద్వారా విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం బతుకమ్మ యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ప్రధాన ప్రత్యేకత గా నిలిచే బతుకమ్మ పండుగ ను ముందు తరాలకు అందించాలని,మహిళ లకు యువతులకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ బతుకమ్మ అని ప్రిన్సిపాల్ సతీష్ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ దాసిరజిని వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ మరియు ఇతర అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మానుకోట ఎంపీ, ఎమ్మెల్యే లను కలిసిన గురుకుల 1:2 అభ్యర్థులు

తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నపం

అక్టోబర్ 05(వాయిస్ టుడే ప్రతినిధి మహబూబాబాద్) మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళీ నాయక్ లను గురుకుల 1:2 అభ్యర్థులు శనివారం వారి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఇటీవల నియామకాలు చేస్తున్న గురుకుల ఉద్యోగాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్లు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు సంబంధించిన రాత పరీక్షలు కామన్ పేపర్లతో నిర్వహించడం వలన ఒక్కొక్కరూ రెండు, మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని అయితే వీటికి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే క్రమంలో పై స్థాయి ఉద్యోగాల నుండి కింది స్థాయి ఉద్యోగాలకు (డిసెండింగ్ ఆర్డర్) ఇచ్చి ఉంటే మూడీ%శీ%టికి ఎంపికైన అభ్యర్థులు వారికి నచ్చిన ఏదో ఒక ఉన్నత స్థాయి ఉద్యోగంలో జాయిన్ అయ్యేవారు. దాంతో మిగతా రెండు ఉద్యోగాలు 1:2 మెరిట్ లో ఉన్నవారి కింది మెరిట్ అభ్యర్థులకు వచ్చి ఉండేవి. కానీ అలా అవరోహణ క్రమం పాటించకపోవడం వలన నోటిఫికేషన్ లో ఇచ్చిన 9210 ఖాళీలకు దాదాపు 3000 పైచిలుకు పోస్టులు నాన్ జాయినింగ్ పోస్ట్ లుగా మిగిలి, బ్యాక్ లాగ్ పోస్టులు అయ్యే అవకాశం ఉంది. దానితో 1:2 కి ఎంపికైన వేలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని విన్నవించారు. సంబంధిత అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఏ ఒక్క పోస్ట్ మిగలకుండా అన్నింటినీ డౌన్ మెరిట్ లిస్ట్ ఇస్తూ, రీలింక్విష్మెంట్ అమలు చేస్తూ పూర్తి స్థాయి ఖాళీలు నింపి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే కోర్టు ద్వారా కూడా దాదాపు పది కేసుల్లో తమకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయని, వాటిని అమలు జరిగేలా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు తూము విజయ్ మనోహర్, యెర్రం శ్రీనివాస్, గుగులోత్ కిషన్ నాయక్, బాల్నే నరేష్, బాణోత్ శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95 జయంతి

నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 05 : మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి కార్యక్రమన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన కార్యక్రమం లో డాక్టర్ సత్య శారద పూల మాలలు వేసి అయన కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి అని, బడుగు బహీనవర్గాలకు ఆశ జ్యోతి గా, కార్మిక నాయకుడుగా, గొప్ప పేరున్న నాయకులు అని అన్నారు. అయన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారనీ,అయన ఆశయ సాధన లో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ చూసే వరకు తుది శ్వాస విడువనని అనే నినాదం తో అహర్నిశలు కృషి చేసారనీ తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనారన్నారని అన్నారు. ప్రపంచంలో లో ఎవ్వరూ ఎక్కడ పుట్టారో అన్నది కాదు.. సమాజానికి వారు ఏమి చేసారు అన్నదే ముఖ్యం అని, అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా గుర్తించ గలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీకాంత్, సూపర్‌ండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా పెరుగుతున్న టమాటా,ఉల్లి ధరలు

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 5: నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మరో భారం పడుతోంది. వర్షాలు, వరదలతో ఇతర రాష్ట్రాల్లో దిగుబడి తగ్గడంతో ఏపీ, టీజీలో టమాటా, ఉల్లి ధరలు ఎగబాకుతున్నాయి. గతవారం ఉల్లి కిలో రూ. 60ఉండగా, ఇప్పుడు రూ.80కి చేరింది. టమాటా ధర గతవారం రూ. 50-60 ఉండగా ఇప్పుడు రూ.80-90 దసరా నాటికి రేట్లు రూ. 100 దాటే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఝాన్సీరెడ్డి త్వరగా కోలు కోవాలని బెజవాడ కనక దుర్గమాత ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు

తొర్రూర్ అక్టోబర్ 05 వాయిస్ టూడే: పాలకుర్తి నియోజక వర్గ పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్వర గా కోలు కోవాలని కోరుతూ తొర్రూర్ మున్సిపల్ 1 వ వార్డ్ కౌన్సిలర్ భూసాని రాము ఆధ్వర్యం లో శనివారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజ లు నిర్వహించి అభిషేకాలు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా బి రాము మాట్లాడుతూ.,తొర్రూర్ పట్టణ కేంద్రం లో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమం లో వేదిక కూలి ఝాన్సీరెడ్డి కి బలమైన గాయాల తో పాటు కాలు విరిగిందని తెలియ చేశారు.ఝాన్సీరెడ్డి త్వర గా కోలు కొని పాలకుర్తి నియోజక వర్గ ప్రజల కు అందుబాటు లో ఉంటూ సమస్య ల ను పరిష్కరించేందుకు మనో ధైర్యం తో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలియ చేశారు.దురదృష్టవశాత్తు స్టేజజ్ కూలడం వలన ప్రమాదం జరిగిందని త్వర లోనే మాతృ సమానురాలు ఝాన్సీరెడ్డి ప్రజల కు అందుబాటు లో ఉంటారని ఎవ్వరు ఆధైర్య పడ వద్దని తెలియ చేశారు.కార్యక్రమం లో బొమ్మన బోయినపోయిన రాజు,సర్పి.రాజేందర్,సర్పి.రమేష్,బ్రహ్మరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

శ్రమ శక్తిని గౌరవించడం ప్రతి పౌరుడి ధర్మం: ఎమ్మెల్యే కే.ఆర్

కాకా జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కే.ఆర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: అణగారిన వర్గాల ప్రతినిధి.. అట్టడుగు పేదల పెన్నిధి.. జాతీయ స్థాయి పదవులకు వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) అని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు అన్నారు. శనివారం స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాకా కుమారులు ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్యే గడ్డం వివేక్, సీనియర్ కాంగ్రేస్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ నిమ్మాని శేఖర్ రావు లతో కలిసి హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఉన్న కాకా విగ్రహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ శ్రమ శక్తిని గౌరవించడం ప్రతి పౌరుడి ధర్మం అయినప్పుడు.. శ్రామిక లోకం చిందించే చెమట చుక్కలను గుర్తించడం ప్రభుత్వాల కనీస ధర్మం అని అందుకే శ్రామికుల స్వేదం ఆ దేశం, ఆ ప్రభుత్వాల ఆర్థిక పురోగతికి ఇంధనం లాంటిదని మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) తన అనుభవంలో ఇలా అనేక అంశాలు చెబుతుండేవారు అని గుర్తుచేశారు. మంచి పనులతోనే మానవ జన్మకు సార్థకత ఉంటుంది ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తెలిపారు. 70 ఏండ్ల కార్మిక ప్రస్థాన ప్రయాణంలో ఐదు దశాబ్దాల రాజకీయ జీవిత గమనంలో కాకా చెరగని ముద్రనే వేసుకున్నారని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడిగా గెలిపించాలి: సిద్ధంశెట్టి వేణు

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ, అక్టోబర్ 05: ఈ నెల 13న జరిగే ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తనను గెలిపించాలని అభ్యర్థి సిద్ధంశెట్టి వేణు ఆర్యవైశ్య సంఘం సోదర, సోదరీమణులు, శ్రేయోభిలాషులను కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని, మాజీ పట్టణ ప్రధానకార్యదర్శిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సంఘ భవనం దాదాపు 2 కోట్ల రూపాయలతో వచ్చే దసరాకు (1 సంవత్సరము లోపల) బిల్డింగ్ కమిటీతో పాటు 9 వార్డుల సంఘాల అధ్యక్షులు ఆర్యవైశ్య నాయకుల సహకారంతో పూర్తి చేస్తానని పేర్కొన్నారు. ఇళ్లు లేని ఆర్యవైశ్య కుటుంబములో ఎవరైనా చనిపోతే 15 రోజులు ఉండడానికి 2 గుంటల స్థలంచూడటం జరిగిందని, అందులో శంకర నిలయం (కర్మ ఖాండ భవనం) ప్రభుత్వ నిధులు, దాతలసహకారంతో పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. పేద ఆర్యవైశ్య ఇల్లు లేని వారి కొరకు 6 ఎకరాల స్థలము చూసి అందులో వారికి తక్కువ ధరకే ఇంటి స్థలం, వాయిదాల పద్ధతిలో కమిటీ వేసి స్థలం ఇప్పించగలనని తెలిపారు.పేద ఆర్యవైశ్యకుటుంబాలకు "వాసవి సేవ మిత్ర కమిటీ" వేసి రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వంచే వచ్చే అన్నిపథకాలు అర్హులు ఐన పేద ఆర్యవేశ్య కుటుంబాలకు తెలిపారు. పేద ఆర్యవైశ్యవిద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామని, వైశ్య కార్పోరేషన్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించి చిరు వ్యాపారాలకు అండగా ఉంటామని అన్నారు. అర్హులైన ఆర్యవైశ్య కుటుంబాలకు ఈడబ్ల్యుసి సర్టిఫికేట్స్ ఇప్పిస్తామని పేర్కొన్నారు. న్యాయ పరిష్కార కమిటి ఆర్యవైశ్య ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారంకు పట్టణ మాజీ అధ్యక్షులు, మండల మాజీ అధ్యక్షులు సీనియర్ ఆర్య వైశ్య నాయకులచే కమిటి వేసి అన్ని రకాల సమస్యల పరిష్కారముకు కృషి చేస్తానని అన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలలో ఎవరు చనిపోయిన వారికి మా కార్యవర్గం అందుబాటులో ఉండి కార్యక్రమాలు నిర్వహిస్తానని, విద్యావంతులైన యువతి, యువకులకు జాబ్ మేళాలు నిర్వహించి అర్హులైనవారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని వెల్లడించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు యారన్ డిపో(నూలు డిపో) మంజూరు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ కేంద్రంగా యారన్ డిపో ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 05: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 18 తేది 05-10-2024 ద్వారా వేములవాడ కేంద్రంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు యారన్ డిపో మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసినారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరింది.. యారన్ డిపో వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 40 వేల మరమగ్గలపై పనిచేస్తున్న 30 వేల మంది నేతన్నలకు లబ్ధి చేకూరుతుంది.

ప్రధానంగా వేములవాడ కేంద్రంగా యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో సుమారుగా 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనుంది

యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా ఉపాధి లభిస్తుంది.. ఇట్టి యారన్ డిపోకు 50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది.. యారన్ డిపో టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలు టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేయను. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యారన్ డిపో మంజూరు చేయడం పట్ల నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వేములవాడ కేంద్రంగా యారన్ డిపో ఏర్పాటుపై స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ, సహకార %డ% చేనేత శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Textiles - Handlooms and Textiles Department - Establishment of Yarn Depot at Vemulawada, Rajanna Sircilla District with Telangana State Handloom Weavers Cooperative Society Limited (TGSCO) as Nodal Agency – Orders – Issued.

INDUSTRIES & COMMERCE (TEXTILE) DEPARTMENT

G.O.Ms.No.18 Dated: 05.10.2024
Read:

From the Commissioner of Handlooms & Textiles and AEPs, Hyderabad Letter. Rc.No.1923/2024-P, dt:25.07.2024.

@@@

Order:-

In the reference read above, the Commissioner of Handlooms & Textiles and Apparel Export Parks, Hyderabad has requested the Government to consider the proposal and issue necessary orders for establishment of Yarn Depot for Powerloom sector with Telangana State Handloom Weavers Cooperative Society Limited (TGSCO) as Nodal agency / Implementing agency and also sanction Corpus fund of Rs.50.00 crores to run the Yarn Depot for procurement and for keeping required yarn as buffer stocks in the Yarn Depot.

2. Government after careful examination of the proposal hereby consider and accord permission for establishment of Yarn Depot at Vemulawada, Rajanna Sircilla District for Powerloom sector with Telangana State Handloom Weavers Cooperative Society Limited (TGSCO) as Nodal agency / Implementing agency and also sanction Corpus fund of Rs.50.00 crores to run the Yarn Depot from available budget under Special B.C Welfare Budget i.e S.H-29 - Assistance to weavers for procurement and for keeping required yarn as buffer stocks in the Yarn Depot.

3. The order for sanction of budget shall be issued separately.

4. The Commissioner of Handlooms and Textiles and AEPs, Hyderabad, shall take further necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Handlooms and Textiles and AEPs, Hyderabad.
Copy to :
The P.S to Special Secretary to Chief Minister
The P.S to Hon'ble Minister for Handlooms and Textiles
The P.S to Chief Secretary to Govt.,
The Vice Chairman & Managing Director,
Telangana State Handloom Weavers Cooperative Society Limited (TGSCO), Hyderabad.
Sf/Sc

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER

వర్షంలో కూడా ఆగని అన్నదాన సేవలు

200మంది అన్నార్తులకు, భక్తులకు అన్నదానంతో పాటు, స్వీట్ల పంపిణీ

1259 రోజులుగా పేదలకు అన్నదానం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ, అక్టోబర్ 05: దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1259 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయాము వద్ద ఉన్న పేదలకు, భక్తులకు అన్నార్తులకు 200 మందికి స్వీటుతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా ఓజ్జల వారి కుటుంబ సభ్యులు, కరీంనగర్ వాస్తవ్యులు పెద్ది శ్రీనివాస్ భాగ్య దంపతులు, కరీంనగర్ మల్కాపూర్ మాజీ సర్పంచ్ కాసారపు శ్రీనివాస్ జ్యోతి దంపతులు, హెగ్గార్స్ మృత్యుంజయ రావు వెంకటేశ్వరరావు సత్యనారాయణరావు భాను ప్రకాష్ రావు నాగేందర్ రావు మరియు కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, చల్లా సత్తయ్య, నక్క వేణు, పొలాస రాజేందర్, జిమ్మేగారి రాజశేఖరశర్మ ముత్యాల సునీత, సంగం ప్రణీత, మధు కవిత వజ్జల సాహితి, సంస్కృతి ముత్యాల సుప్రజ మధు ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి 'కాకా' కృషి

అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05: బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి కృషి చేశారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పేర్కొన్నారు.గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి "కాకా" చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీ గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాల సంతోషకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో డీ.వై.ఎస్.ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఆడి పాడిన మహిళా అధికారులు, ఉద్యోగీణులు, సిబ్బంది

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05: జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. వేడుకలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకుముందు ఆయా డిపార్ట్మెంట్ ల మహిళా అధికారులు, ఉద్యోగినులు, సిబ్బంది రంగురంగుల పువ్వులతో బతుకమ్మను తీర్చిదిద్దారు. అనంతరం చిత్తు.. చిత్తులా బొమ్మ.. ఒక్కేసి పువ్వేసి చందమామ పాటలకు ఆడి పాడారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మహిళా అధికారులు, ఉద్యోగినులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు.

మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామికి కలెక్టర్ ఘన నివాళి

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05: మాజీ కేంద్ర మంత్రివర్యులు గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి అందించిన సేవలను కొనియాడారు.

డిజిటల్ ఫ్యామిలీ సర్వే పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

వివరాలు పక్కాగా సేకరించాలి

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 05: డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా అన్ని కుటుంబాల వివరాలు పక్కాగా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలో కొనసాగుతున్న సర్వేను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది చేస్తున్న సర్వే, తీసుకుంటున్న పత్రాలు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబానికి సంబంధించిన జనన, మరణ వివరాలు, ఫోటోలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గడ్డం వెంకట్ స్వామి (కాక) 95 వ జయంతి

నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ఇల్లందకుంట అక్టోబర్ 5 (వాయిస్ టుడే): పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు పేదలకు కార్మికులకు మెరుగైన జీవన సదుపాయాలను కల్పించడం కోసం విశేష కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా మండలం లోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో కార్మికులకు వారి కుటుంబాలకు పెన్షన్స్ స్కీం అమలయ్యేలా చేసిన ఆధ్యుడు కాకా అని ,పేదల కోసం నిగ్గదీసి అడగడంలో నిజం మాట్లాడడంలో కాక వెనుకడుగు వేసిన రోజు లేదని ,అంబేద్కర్ ఆశయాల కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహానీయుడు అని,

రాజకీయ భీష్ముడు కార్మిక బాంధవుడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, పైడిపల్లి దేవేందర్,గుండ్ల వెంకన్న ,రాజేందర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెద్ది కుమార్ ,రాజబాబు, కొమురయ్య, రాజయ్య ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణసంచా దుకాణాల దరఖాస్తుల గడువు అక్టోబర్ 12వ తేదీ వరకు

కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐ.పి.ఎస్.

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈనెల అక్టోబర్ 12వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ నందు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తిస్థాయిలో నియమ నిబంధనలు రక్షణ చర్యలు చేపట్టిన వారికే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయాలు జరిపే వ్యాపారులు వివిధ ప్రభుత్వ శాఖల నిరభ్యంతర పత్రాలు పొందిన తర్వాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అనంతరం ఆ ప్రాంతంలోని భద్రత చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే వ్యాపారులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్ కార్డు, వారి వారి పదవ తరగతి మెమో, 600 రూపాయల చలాన్ ను జతచేస్తూ, ఐదు సెట్స్ ల జిరాక్స్ కాపీలను ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు అందజేయాలని సూచించారు. ఈనెల 12వతేదీ తర్వాత అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు.నిర్దేశించిన ప్రాంతాల్లో కాకుండా ప్రజలు నివసించే ప్రాంతాలు, వివిధ దుకాణాల వద్ద మరియు ఇతర ప్రదేశాలలో చట్టాన్ని అతిక్రమించి బాణసంచా విక్రయాలకు పాల్పడితే ప్రజల రక్షణకు భంగం వాటిల్లే అవకాశం ఉన్నందున అట్టి వ్యాపారులపట్ల కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

అన్న ప్రసాద వితరణ చేసిన దంపతులు: మ్యాన కవిత- మహేందర్

చిగురుమామిడి (వాయిస్ టుడే): మండల కేంద్రంలో దుర్గామాత వద్ద మూడవరోజు పండితులు ఆకవరం శివప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు అనంతరం: దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దంపతులు మ్యాన కవిత మహేందర్ ఆకాంక్షించారు. శనివారం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అయిన అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న అమ్మవారి వద్ద మ్యాన కవిత మహేందర్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు చిగురుమామిడి మండలంలో దుర్గామాత నవరాత్రి సందర్భంగా యువకులు స్వాములు దీక్షలతో పాటు ఉత్సవాలను అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. మండలంలో మండపల వద్ద అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి నిత్యం వేల రూపాయలలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి జిల్లా నాయకులు చిటిమల రవి మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు సాంబారు కొమురయ్య మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పెనుకుల తిరుపతి తో పాటు లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి గ్రామస్తులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 5: వేములవాడ మండల డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షునిగా భారీ మెజార్టీతో గెలుపొందిన చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కి సన్మానం చేసిన తడగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు కొండ శంకరయ్య. ఆయన తో పాటు ఆటో కార్మికులు మండల నరేష్, ఎడపల్లి భూమేష్,కట్ట శేఖర్, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆటో యూనియన్ నాయకులు షేక్ సాబీర్, బొడిగె నరసన్న, మరిపెల్లి రాజు ,సయ్యద్, అన్వర్, సందల మహేష్, నల్గొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల మాల మహానాడు నూతన కార్యవర్గం ఎన్నిక

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు రాగుల రాములు, నాలుక సత్యం ,రోడ్డ రామచంద్రం ,దోసల చంద్రం, బోయినపల్లి మండల నాయకులు బొలుమల శంకర్, జంగం అంజయ్య ఆధ్వర్యంలో బోయినపల్లి మండల మాల మహానాడు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్షులు రాకం రాజేష్, ఉపాధ్యక్షులు కాడే భాస్కర్, ఇడుగు నరేష్, కోశాధికారి దాసరి బాబు, సంయుక్త కార్యదర్శి మండల నరేష్, ఎర్ర రవి, నిమ్మల సాగర్, యదా ప్రేమ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఈసారి రాజారామ్ ,వేల్పుల బాబు ,రాకం అనిల్,రాకం మహేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ బిట్ల ప్రవీణ్ కుమార్, ఎన్నికయ్యారు.బోయిన్పల్లి మండల మాల మహానాడు సభ్యుల ద్వారా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

బ్రాస్ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల అధ్యక్షుడిగా మచ్చ దాసు

ఇల్లంతకుంటబీ ఇల్లంతకుంట మండల బ్రాస్ బ్యాండ్, వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మచ్చ దాసు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండలంలోని వాయిద్య కళాకారులు సమావేశమై నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడి గా మచ్చ దాసు,ఉపాధ్యక్షుడిగా పెండ్యాల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గా తిప్పరవేని శ్రీనివాస్, కోశాధికారిగా లింగంపల్లి రవి, ప్రచార కార్యదర్శి గా మచ్చ నాగరాజు లతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు

చిగురుమామిడిలో ఘనంగా కాకా జన్మదిన వేడుకలు

చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలో జీవీఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు మాశం సదికుమార్ ఆధ్వర్యంలో రాజకీయ భీష్ముడు, పేదల బంధువు గడ్డం వెంకటస్వామి అలియాస్ కాకా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకా 95వ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రాదేశిక మెంబర్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ళ రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ, వంగర మల్లేశం, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ శాబొద్దిన్, సి పీ ఐ పార్టీ రాష్ట్ర నాయకురాలు గూడెం లక్ష్మి, పీచు మల్లారెడ్డి మండల యూత్ విభాగం నాయకులు జిల్లెల్ల రమేష్, జిబిఎస్ ఫౌండేషన్ సభ్యులు రోడ్డ రవీందర్, నాగేల్లి అంజయ్య, దంత సదానందం దొంత కరుణాకర్, గాజుల జయరాజు, కొప్పుల భాస్కర్, కొర్రి సదానందం, మండల నాయకులు జిల్లెళ్ల ప్రసాద్ మరియు గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

యువత కోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు కృషి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

చొప్పదండిలో పలు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల లో విస్తృతంగా పర్యటించారు

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, యువతకు పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శనివారం చొప్పదండి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు... పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో, అధ్యాపకులతో పట్టభద్రులతో సమావేశం నిర్వహించి ఓటు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానన్నారు...అంతకు ముందు చొప్పదండిలోని పలు భవాని మాతఆలయాలు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువత నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు

బిజెపి కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ నియామకం

కన్వీనర్‌గా నిరంజన్ రావు

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ధార్మిక సెల్ నూతన కమిటీ ఏర్పాటయింది. కన్వీనర్ గా బొండుగులపటి నిరంజన్ రావు, జెయింట్ కన్వీనర్ లుగా ఏరబాటి శశికాంత్, జనుమంచి విజయ్ కుమార్ శర్మ లు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నియామకపు ప్రకటన విడుదల చేశారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వారు నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. బిజెపి ధార్మిక సెల్ కు నూతనంగా నియమితులైన బాధ్యులు మాట్లాడుతూ బిజెపి ధార్మిక సెల్ ను జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయడానికి తగిన కృషి చేస్తామన్నారు. ధార్మిక, ధర్మ రక్షణ కోసం ఏర్పాటైన ఇట్టి సెల్ ఆధ్వర్యంలో తగిన క కార్యక్రమాలు చేపట్టి ముందు కొనసాగుతామని వారు ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి ధార్మిక సెల్ బాధ్యులుగా తమ నియామకానికి సహకరించిన బిజెపి శ్రేణులు అందరికీ , ముఖ్యంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ,ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహపూర్వకంగా ఆడాలి

నేటి ఓటమి రేపటి గెలుపు కు నాంది

చిగురు మామిడిలో సిపిఎల్ 4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలో నియోజవర్గ స్థాయి క్రికెట్ సీపీల్ 4 టోర్నమెంట్ ను శనివారం రోజున బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పిచుపల్లి బొమ్మనపల్లి జట్ల మధ్య టాస్ వేసి టోర్నమెంట్ను ప్రారంభించారు. అంతకుముందు వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వకంగా ఆడుకోవాలని నేటి ఓటమి రేపటి గెలుపుకునందిగా ప్రతి క్రీడాకారుడు ముందుకు వెళ్లాలని గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులు యువకుల నైపుణ్యాన్ని బయటకు తీయడానికి చిగురుమామిడి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చెడుదారిన వెళ్లకుండా చదువుతోపాటు క్రీడలలో రాణించి జిల్లా రాష్ట్రస్థాయిలో చిగురుమామిడి మండలానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా టోర్నమెంట్కు స్పాన్సర్ గా విన్నర్ కు బహుమతి షీల్డ్ తో పాటు 20 వేల రూపాయలు రన్నర్ కు పదివేల రూపాయలతో పాటు పలు షీల్డను కొత్త శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్నారని ఆర్గనైజర్స్ తెలిపారు. క్రీడాకారుల తరఫున వారికి అభినందనలు తెలిపారు. నియోజవర్గ స్థాయి టోర్నమెంట్లో 40 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, పీచుపల్లె బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఆర్గనైజర్స్ గందె సాయినాథ్ జీల లడ్డు క్రీడాకారులు గ్రామస్తులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయదశమి పండుగ కానుకగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన డి ఏలను వెంటనే మంజూరు చేయాలి

తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల మరియు పెన్షనర్లు ఎగ్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్

హుజూరాబాద్ అక్టోబర్ 5 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్ల కు ఇవ్వవలసిన 5 డి ఏ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి లకు తెలంగాణ ఉద్యోగుల గెజిటెడ్ అధికారుల ఉపాధ్యాయుల కార్మికుల మరియు పెన్షన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శనివారం రోజు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వవలసిన డి ఏ లు పెండింగ్ ఉండటం తెలంగాణ రాష్ట్రంలో నూతనముగా గత సంవత్సరము కితం ఏర్పాటు అయిన కాంగ్రెస్ ఐ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్ల కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడైనా విజయదశమి

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన డి ఎ లను వెంటనే విజయదశమి పండుగ కానుకగా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా విజయదశమి పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు కానుకగా డి ఎ లను తప్పకుండా ఇస్తారని ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన కొరకు ఎదురుచూస్తున్నారు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా తెలిపారు ఎందుకంటే చిన్నచిన్న ఉద్యోగులు వారి కుటుంబాలకు విజయదశమి పండుగ సందర్భంగా కొత్త బట్టలు తమ కుటుంబ సభ్యులకు పండుగకు వచ్చే బంధువులకు కొనవలసి ఉంటుంది దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి కుటుంబంలో ఎన్నో ఖర్చులు ఉంటాయి కనుక ఈ సందర్భంగా మన తెలంగాణ డైనమిక్ టైగర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి చొరవ తీసుకొని ప్రభుత్వం ఉద్యోగులకు మంజూరు చేయవలసిన డి ఏ లను వెంటనే ఇస్తారని ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.

ఎన్ సి డి కార్యక్రమము పై ఎన్ సి డి సుపర్వైజర్లకు, స్టాఫ్ నర్సులకు సమీక్ష, సమావేశం

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కరీంనగర్ కార్యాలయంలో ఎన్ సి డి కార్యక్రమము పై ఎన్ సి డి సుపర్వైజర్లకు, స్టాఫ్ నర్సులకు సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎన్ సి డి కేసులను సమీక్షించి, వాటిని 100% పూర్తి అయ్యేలా చేయాలని, సూచించారు. సంవత్సరంలో ఒకసారి తిరిగి, 30 సం,,ల పై బడిన వారందరికి, రక్త పోటు, మదుమేహం క్యాన్సర్ పరీక్షలు చేయాలని తెలియజేశారు. ఎన్ సి డి కేసులను సమీక్షించి, వాటికి 100% అభా కార్డ్ జెనరేట్ అయ్యేలా చూడాలని, అదే విధంగా ఈ - సంజీవని కాల్స్ ద్వారా ప్రజలకు 100% చేయాలని, మానసిక ఒత్తిడి సమస్యలు ఎదురైతే ఉచిత కౌన్సిలింగ్ కొరకు టెలీ మానస్ టోల్ ఫ్రీ నంబర్ 14416 ను సంప్రదించాలని సూచించారు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత గారు, స్వామి, డి.పి.ఓ, జె.సరస్వతి, హెల్త్ ఎడ్యుకేటర్, స్వాతి, డి.డి.ఎం పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి హత్య

కుటుంబ సభ్యులే హంతకులు అని అనుమానం

హుజూరాబాద్ అక్టోబర్ 5 (వాయిస్ టుడే): హుజూరాబాద్ శివారులోని రాజపల్లి గ్రామానికి చెందిన నోముల రాజు (30)శనివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%ొ%ఉదయం తల్లిదండ్రులైన నోముల చంద్రయ్య,ఎల్లమ్మలు ఇంటి ముందుకు వచ్చి మా కుమారుడు లేవడం లేదని చుట్టుపక్కల వారికి తెలిపారని.వారు ఇంట్లోకి వెళ్లి చూడగా మంచంపై రాజు శవమై ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి,టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూనస్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి..నోముల రాజు హత్యకు గురైనట్లు గుర్తించారు.మంచంపై విగతజీవిగా ఉండగా అతని నుదిటిపై ఆయుధంతో కొట్టిన గాయాలు ఉన్నాయి. మంచం చుట్టూ రక్తం మరకలు ఉన్నాయి. గొడ్డలితోగాయపరిచి చంపి ఉంటారని పోలీసులు అనుమానించారు.మృతుని తల్లిదండ్రులు,సోదరుడు అంజిలను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. నోముల రాజు గత కొంతకాలంగా మద్యం సేవిస్తూ తల్లిదండ్రులతో గొడవ పడుతుండేవాడని తెలిసింది. సోదరుడు అంజి హైదరాబాదులో కారు నడుపుతూ జీవిస్తున్నాడని గత నాలుగు రోజులుగా ఇంటి వద్దనే ఉంటున్నాడని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కలెక్టరేట్‌లో కాకాకు నివాళి

కరీంనగర్ అక్టోబర్ 05(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర సాధనకు కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ వెంకటస్వామి(కాకా) చేసిన సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ప్రపుల్ దేశాయ్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాకా జయంతి అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తో పాటు డీఆర్ఓ పవన్ కుమార్.. కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి వి భాను నాయక్

కోదాడ , 5 అక్టోబర్ వాయిస్ టుడే) విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ప్రభుత్వ కళాశాలలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అంకితభావంతో కృషి చేస్తూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి వి భాను నాయక్ కోరారు .శనివారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఐ ఓ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు చాలా కీలకమని ఈ దశలో విద్యార్థుల నడవడికపైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం కళాశాలకు హాజరవుతూ అధ్యాపకులు చెప్పే సూచనలను సలహాలను పాటించాలని కోరారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అధ్యక్షత వహించగా అధ్యాపకులు షేక్ జానీ పాషా కే శ్రీధర్ సిహెచ్ కృష్ణ బీ మహేష్ ఎన్ ఈశ్వర్ కే శ్రీనివాస్, రజిత సుజాత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

రోడ్డుని ఆక్రమించి ఇంటి నిర్మాణం - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు

జమ్మికుంట అక్టోబర్ 5 (వాయిస్ టుడే): పట్టణం లోని ఏడవ వార్డు దుర్గాకాలనీ లో పాత మణికంఠ రైస్ మిల్లు ఎదురు గల్లీలో గత 30 సంవత్సరాల నుండి పాత మేజర్ గ్రామపంచాయతీ ప్రస్తుతం మున్సిపల్ ఆ గల్లీలో 12 పిట్ల రోడ్డు ఉంది. మేజర్ గ్రామపంచాయతీ చట్టం ప్రకారము రెండు వైపులా ఐదు ఫీట్లు వదిలిపెట్టి గ్రామపంచాయతీ గాని మున్సిపల్ కానీ పర్మిషన్ ఇవ్వవలసి ఉంటుంది కానీ మున్సిపల్ అధికారులు చట్టానికి విరుద్ధంగా పర్మిషన్ ఇచ్చుకుంటూ పోవడం జరుగుతుందని అలాగే అదే కాలనీకి చెందిన గడ్డం పెద్దులు తన పాత ఇల్లు నిర్మాణాన్ని కూలగొట్టి పాత కట్టడం కంటే మూడున్నర ఫీట్లు ఎక్కువ గ్రామపంచాయతీ డ్రైనేజీని ఆక్రమించుకొని నూతన నిర్మాణం ఇంటికి కోసం పర్మిషన్ తీసుకోవడం జరిగినది కానీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నిర్లక్ష్యం వలన రోడ్డును ఆక్రమించిన వ్యక్తి రాత్రికి రాత్రే ఇల్లు నిర్మాణం చేయడం జరుగుతుందని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక కౌన్సిలర్ ను సంప్రదించిన ఎలాంటి స్పందన రాలేదని కాలనీవాసులు అన్నారు. సదరు వ్యక్తికి కౌన్సిలర్ కూడా వత్తాసు పలుకుతున్నారని కాలనీవాసులు అన్నారు. ఇట్టి విషయాన్ని మున్సిపల్ అధికారులకు రాతపూర్వకంగా వినతిపత్రం ఇచ్చిన స్పందనలేకపోవడంతో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించిన ఇంటి యజమాని మారకపోగా ఎవరొచ్చినా వాళ్లను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ బూతులు తిడుతూ.. నా ఇంటి మీదికి వస్తే నరుకుతా.. కొడతా అని బెరింపులకు గురి చేస్తున్నాడని కాలనీవాసులు తెలిపారు. ఇతను కొన్ని రోజుల క్రితం ఆ కాలనీవాసులు రోడ్డులో గోడ పెడుతున్నావని ప్రశ్నించగా దాడికి పాల్పడడం జరిగిందనీ కాలనీ వాసులు తెలిపారు. ఎవరు ముందుకు వచ్చి మాట్లాడిన వారిని దుర్భాషలాడుతూ నానా బూతులు తిట్టడం జరుగుతుందన్నారు. స్థానిక కాలనీ వాసి అయిన వేణు మాట్లాడుతూ ఇదే కాలనిలో మేము గత 27 సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకొని ఉంటున్నామని అప్పటినుండి

ఇప్పటివరకు మా కాలనీకి డ్రైనేజీ కానీ, పైప్ లైన్ కానీ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామపంచాయతీ నుండి వార్డు మెంబర్లు మారిన 2011 నుండి మున్సిపల్ గా మారిన కౌన్సిలర్లు గాని మున్సిపల్ అధికారులు గానీ స్పందించడం లేదని ఆరోపించారు. ఇంటి పన్నులు, నల్ల పన్నులు మాత్రం మున్సిపల్ లెక్క ప్రకారమే తీసుకుంటున్నారు కానీ మా డ్రైనేజీ లేకుండా ఇన్ని సంవత్సరాలు ఉండడం జమ్మికుంట పట్టణంలోనే ఎక్కడ లేదని ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ అధికారులు డ్రైనేజీలు లేకుండా కొత్తగా నిర్మిస్తున్న గృహాలను తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు నిర్మాణాన్ని ఆపిన మున్సిపల్ అధికారులకు సెలవు ఉన్న రోజులలో సదరు వ్యక్తి చట్ట విరుద్ధంగా రాత్రికి రాత్రి నిర్మాణం చేయడం జరుగుతున్నదని వారన్నారు. పైన కరెంటు లైన్ కూడా పిల్లరుకు ఆనుకొని ఉన్న లైనును కరెంటు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అట్టి వైర్లకు పైపులు తొడిగించి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, కరెంటు అధికారులు స్పందించి కరెంటు లైన్ కింద ఉన్న పిల్లర్లను తొలగించాలని వారు కోరారు. ఎన్నోసార్లు స్థానిక కౌన్సిలర్ కు మొరపెట్టుకున్న స్పందించలేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా ప్రజల విజ్ఞప్తిని పట్టించుకోని అక్రమ నిర్మాణాన్ని ఆపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టరు

సిబ్బంది గైర్హాజర్‌పై ఆగ్రహం.. సాయంత్రం కలెక్టరేట్ కు సిబ్బంది వొచ్చి వ్యక్తిగత వివరణ ఇవ్వాలని ఆదేశం

కోరుకొండ, అక్టోబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) విధి నిర్వహణలో నిబద్ధత, జవాబుదారీ తనం కలిగి ఉండాలని, నిర్లక్ష్య వైఖరి వహించిన వారిపై క్రమశిక్షణ చర్యల తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హెచ్చరించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, హాజరు పట్టిక ప్రకారం హాజరైన సిబ్బంది వివరాలు డ్యూటీ లో డిప్యూటి తహసీల్దార్ ఏ రజనీ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఎందుకు కార్యాలయంలో లేరని? వివరాలు తెలుసుకుని, హాజరు పట్టిక ను తన వెంట తీసుకుని వెళ్ళి, సంబంధిత సిబ్బంది కలెక్టరేట్ కు వొచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టడం కోసం పంపడం జరిగిందనీ, ఈ సమయంలో కార్యాలయ విధుల్లో ఉండాల్సిన సిబ్బంది బాధ్యత రాహిత్యంతో వ్యవహరించిన తీరు పై కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో ఖచ్చితంగా సమయ పాలన పాటించడం, సిబ్బంది కదలికలను సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేసి అనంతరం ఆయా విధుల్లో హాజరు కావాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది నుంచి వివరణ తీసుకొని నివేదిక అందచేయాలని తహసిల్దార్ ని కలెక్టరు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఎటువంటి అనుమతులు లేకుండా గైరాజరైన సిబ్బంది వివరాలను హాజరు పట్టిక లో కలెక్టర్ నమోదు చేశారు.

పండుగల సాయన్న విగ్రహావిష్కరణ

చేవెళ్ల...అక్టోబర్ 5(వాయిస్ టుడే)చేవెళ్ళ మండలం కేంద్రంలో పండుగల సాయన్న విగ్రహావిష్కరణ వార్షికోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల వీరుడు సూర్యుడు పండగ సాయన్న ఆనాడు గ్రామంలో పెత్తందారులు స్వైర విహారం చేసేవారు దొరల ఆధిపత్యానికి అడ్డు లేకుండా ఉండేది భూస్వాముల దగ్గర వంగి వంగి నడవాల్సి వచ్చేది ఎదురు తిరిగి మాట్లాడే వారు కారు అన్నారు. ఈ పరిస్థితిలను చూసి పండగ సాయన్న ఉద్యమాలు చేశారన్నారు. ధనవంతులను భూస్వామిని కొట్టి పేదలకు పెట్టమన్న ఒక సూత్రాన్ని ద్వారానే అధిపతి శక్తులపై యుద్ధం చేయటం పండగ సైన్ అభిమతం ఉన్నది యుద్ధం చేసే క్రమంలో ప్రజలను చైతన్య పరచాలి. పెద్ద నీతి అవగతం చేసుకొని సాయన్న ప్రజాక్షేత్రంలో ఆయుధం పట్టుకున్నాడు అన్నారు. సాయన్న పరిణతికి చెందిన బహుజన వీరుడు జ్ఞానపదుడు,చెలాయిస్తున్నాయో గుర్తించి ఎదుర్కొనడానికి సిద్ధమయ్యాడు అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు

రామకృష్ణాపూర్ అక్టోబర్ 5 (వాయిస్ టుడే)బీ బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకొని క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జంగం కళ కాకా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ మురళీకృష్ణ, మేనేజర్ డి స్వామి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, రెవెన్యూ ఆఫీసర్ సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకల వరలక్ష్మి

భద్రాచలం, అక్టోబర్ 05 (వాయిస్ టుడే): అరుకు పార్లమెంట్ మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకల వరలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాపునాడు రాష్ట్ర అధ్యక్షురాలు సుహాసిని కృష్ణ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. విష్ణు మొలకల వరలక్ష్మి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గా ఉన్న విషయం విధితమే. భద్రాచలం రోటరీ క్లబ్ సభ్యురాలుగా ఆమె సామాజిక సేవలో పాల్గొంటున్నారు. వీరి తండ్రి డాక్టర్ పాలరాజు వేమూరు శాసనసభ్యులుగా, పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ వ్యవస్థాపకులు గా సుపరిచితులే. విష్ణు మొలకల వరలక్ష్మి కాపునాడు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా నియమితులు కావటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా రిపోర్టర్ రామచంద్రం జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే అక్టోబర్ 5 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా గజ్వేల్ జగదేవ పూర్ మండల రిపోర్టర్ నర్రా రామచంద్రం జన్మదినం సందర్భంగా మాందాపూర్ యువజన అధ్యక్షులు నర్రా అనిల్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల పోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మందాపూర్ యువ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కారం లో జాప్యం వద్దు..

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజల్లో నమ్మకాన్ని కల్పిస్తే మీ వద్దకే పరిష్కారం కోసం వస్తారు..

మండల స్థాయిలో పరిష్కారం లభించే వాటి కోసం కలక్టరేట్ కి వస్తే క్షేత్ర స్థాయి అధికారి వివరణ ఇవ్వాలి

అవసరమైతే క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి పరిష్కారం చేయ్యాలి

రానున్న మూడు రోజుల్లో పరిష్కారం చేయవలసినవి 21 అర్జీలు

రాజమహేంద్రవరం, అక్టోబర్ 5 (వాయిస్ టుడే ప్రతినిధి) : అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో శాఖల వారీగా పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కార పరిస్థితి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల వారీగా సమీక్ష చేస్తున్నట్లు తెలిపారు. రెవిన్యూ, పంచాయతి రాజ్ శాఖల పరంగా అత్యధికంగా ప్రతి సోమవారం అర్జీలు పరిష్కార మార్గం కోసం వస్తున్నారని పేర్కొన్నారు. ఆమేరకు అదే స్థాయిలో వాటిని పరిష్కారం చేసే దిశగా మండల స్థాయి అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ అవసరం అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి , మంత్రుల కార్యాలయాలు నుంచి , కలక్టరేట్ నుంచి వొచ్చి అర్జీలు పరిష్కార విషయములో మరింత సమర్ధవంతంగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ మండల స్థాయి పరిష్కారం లభించే అర్జీలు కలక్టరేట్ కు రావడం జరుగుతోందన్నారు. వారికి మీ మీ కార్యాలయాల్లో పరిష్కారం పై సందేహాలు ఉన్న నేపథ్యంలో కలక్టరేట్ కు వస్తున్నారనీ, నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచేలా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిధిలో పరిష్కారం కోసం వొచ్చిన అర్జీని ఎందుకు పెండింగ్ ఉంచాల్సి వొచ్చింది, సర్వేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయలేదా అంటూ తహసిల్దార్ ను వ్యక్తిగతం గా కలెక్టర్ వివరణ కోరారు. అదే విధంగా ఆర్ అండ్ బి కి చెందిన నల్లజర్ల రాష్ట్ర రహదారి మార్గంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కోసం వొచ్చిన ఆర్జీ విషయములో జాతీయ, రాష్ట్ర హై వే లలో స్పీడ్ నియంత్రణా ఏర్పాటుకు ప్రభుత్వం మార్గదర్శకాలు అనుమతించని, వేగానియంత్రణ బోర్డ్ లని ఆయా యాజమాన్యాలు ఏర్పాటుకి అవకాశం కోసం పరిశీలన చేయవచ్చునని కలెక్టరు కి వివరించారు.అర్జీలు పరిష్కారం స్థాయి 90 శాతం పైగా ఉన్నా, నూటికి నూరు శాతం పరిష్కారం దిశగా అడుగులు వేయాలనీ కలెక్టరు ప్రశాంతి తెలిపారు. జిల్లాలో 763 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిలో 72 గంటల్లోగా పరిష్కారం చెయ్యాల్సినవి 21 , నాలుగు రోజుల నుంచి తొమ్మిది రోజుల్లోగా పరిష్కారం చేయవలసినవి 78, పది రోజుల్లోగా పరిష్కారం చేయవలసినవి 650 ఉన్నాయని పేర్కొన్నారు. అర్జీలు పరిష్కారం కోసం గరిష్టంగా 10 రోజుల లో పరిష్కారం చేయాలన్నారు.వీటిలో పరిష్కారం పరిమితుల దాటినవి 3 ఉన్నాయనీ మైన్స్ 2, రెవిన్యూ ఒకటి ఉన్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి, ఆర్డీవో , మండల స్థాయి లో పెండింగులో ఉన్న పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం చెయ్యని అధికారుల వారీగా ఆయా అధికారులను వివరణ కోరుతూ లేఖలు రాసినట్లు చెప్పారు. అర్జీలు పరిష్కారం చెయ్యని వాటికీ సహేతుకమైన కారణాలు తెలియ చేయాలన్నారు. ఆమేరకు సంబంధిత శాఖల అధికారులు వ్యక్తిగతం గా హాజరై వివరణ ఇస్తూ, యదార్ధ స్థితి నీ కలెక్టరు కు వివారించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాములపర్తి గ్రామంలో మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

వాయిస్ టుడే అక్టోబర్ 5(సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.మూడవ రోజు పూజలో బోయిని కృష్ణ, సావిత్రి ,బోయిని రాజు,జ్యోతి దంపతులు శ్రీ లక్ష్మీనరసింహ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాయి మెరిట్ హై స్కూల్ నందు వన్యప్రాణుల సంరక్షణ అవగాహన సదస్సు

ముదిగొండ మండలం అక్టోబర్ 5 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో సాయి మెరిట్ హై స్కూల్ నందు అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవములు సందర్భంగా వన్యప్రానులను ఎలా కాపాడాలి వాటిని ఎలా సంరక్షించాలని విద్యార్థిని విద్యార్థులకు అటవీశాఖ అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ పి శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ శంకరయ్య, డిఆర్ఓ కెవి రామారావు, ఎఫ్ ఎస్ ఓ డానియల్, బీట్ ఆఫీసర్లు నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఆదివారం రోజు 2024.అక్టోబర్ 06 మధ్యాహ్నం 2:30 నిమిషాలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేయనున్నారు కావున.మీ మీ గ్రామాల లబ్ధిదారులకు సమాచారం అందజేసి ఈ కార్యక్రమానికి మీరు హాజరు కాగలరు.

గౌరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవీమాత

మక్తల్ అక్టోబర్ 05 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలిసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గౌరీ దేవి అలంకరణలో వాసవీమాత దర్శనమిచ్చారు. ఉదయం గణపతి ప్రార్ధన సాయంత్రం సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఆలయంలో మహిళలు, చిన్నారులు,ఆటపాటలతో నృత్యాలు చేశారు, ఆలయ ప్రాంగణంలో మహిళలు వేసిన అమ్మవారి ముగ్గు అందరిని ఆకట్టుకుంది, అనంతరం పల్లకి సేవ, రథోత్సవము, శేష వాహనంపై అమ్మవారు ఊరేగింపు చేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా అమ్మవారు కొలువై ఉన్నారని అన్నారు, మంత్రాలయం వాస్తవ్యులు దసరా నవరాత్రుల విశిష్టత గురించి , అమ్మవారి పారాయణం, పురాణాల గురించి విశ్లేషించారు, పూజ కార్యక్రమం లో చిన్నారులు, మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు , అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, పట్టణ ప్రజలు, భక్తులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

చేవెళ్ల..అక్టోబర్ 5(వాయిస్ టుడే)అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు , శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ,తాండూర్, పరిగి ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి... మహనీయుల చిత్రపటాలకు పూల మాలలతో నివాళి అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు , శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి , ఎం ఎల్ ఏ లు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన అతిథులు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు భావితరాలకు బాటలు వేస్తారు.ప్రభుత్వ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మా గురువులకు నా స్పష్టంగా నమస్కారం. ఉపాధ్యాయుల సమాజానికి మార్గదర్శకులు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న ప్రాధాన్యత మరి ఎవరికీ ఉండదు. ప్రభుత్వ పాఠశాలలను చేసేందుకు కృషి చేస్తున్నాం. ప్రైవేట్ పాఠశాలలు ఎందుకు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయో అనే అంశాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆలోచించాలి. రాష్ట్రం లో మరో నూతన విద్యా విధానం తెస్తాం. అందుకు క్యాబినెట్ సబ్ కమిటీ అధ్యయనం చేస్తుంది.317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు దసరా లోపే మేలు జరుగుతుంది. ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలను అంశం సిఎం కు నివేదిస్తాం అన్నారు.

సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి ఆర్థిక సహాయం అందించిన ఐటీసీ

భద్రాచలం, అక్టోబర్ 05 (వాయిస్ టుడే): భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకం తీసుకురావడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో ని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు కాను1,60,000 రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉంది. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి గారి చొరవతో పట్నం అనుష రెడ్డి గారు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.కాగా ఈరోజు ఐటీసీ సంస్థ తరఫున ఐటిసి హెడ్ చంగల్ రావు 50 వేల రూపాయలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కు వారికి అందించారు. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ చంగల్ రావు, టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, కనక మేడల హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, (జీవన్ హాస్పిటల్), కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

వాయిస్ టుడే అక్టోబర్ 5 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపల్లి ఎలాంటి అడ్డు అదుపు, నియంత్రణ లేకుండా విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని లేనిపక్షంలో ప్రజలందరు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ పోతిరెడ్డిపల్లి గ్రామ శాఖ మహాసభ పాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ నేడు పేద, మధ్యతరగతి ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికి బతకమ్మ, దసరా, దీపావళి, పం డుగల సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ఏమాత్రం పట్టించుకోవడంలేదని దీనితో పేద మధ్యతరగతి ప్రజలు విపరీతంగా దోపిడీకి గురవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని, ధరలను పెంచడం అంటే ప్రజలను దోచుకోవడమేనని ఈ దోపిడీ విధానంపై నిరంతరం పోరాడేది సిపిఎం పార్టీ ఒక్కటేనని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన పోతిరెడ్డి గ్రామ మహాసభలో గ్రామంలో అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా సమస్యలు పెండింగులో ఉన్నాయని, చెరువులు నింపేందుకు కాలువల నిర్మాణాలపై, పెదరాజుపేట నుండి పోతిరెడ్డిపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం గ్రామ ప్రజలను ఏకం చేసి రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం పోతిరెడ్డిపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా గర్నపల్లి చంద్రం నూతనంగా తిరిగి ఎన్నికయ్యారు. సోషల్ మీడియా బాధ్యునిగా పాల వెంకటేశం ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యుడు బోయిన మల్లేశం, కత్తుల నరసింహారెడ్డి, చాప రమేష్ గుడిసె నరసింహులు, రాజు, కృష్ణమూర్తి, భూమయ్య, నర్సింలు పాల్గొన్నారు.

సాయి మెరిట్ విద్యాసంస్థలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

ముదిగొండ మండలం అక్టోబర్ 5 వాయిస్ టుడే బీ ముదిగొండ మండల పరిధిలోని కమలాపురంలోని సాయి మెరిట్ విద్యాసంస్థల్లో శనివారం కరస్పాండెంట్ కందుల శంకరయ్య ఆధ్వర్యంలో ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో కోలాటం నృత్యాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండగ విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు. మహిళా టీచర్ల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిపాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 5 2024 (వాయిస్ టుడే) : నిత్యవసర ధరల పెరుగుదల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సీనియర్ నాయకులు చిప్ప నరసయ్యలు మాట్లాడారు, మాట్లాడుతూ నిత్యవసర వస్తువులైన పప్పులు, కూరగాయలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని, ప్రభుత్వాలు మాత్రం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని అన్నారు. అడవుల్లో ఉన్న నక్సలైట్ల నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేట్ శక్తుల ఆజ్ఞల మేరకు బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ, నిర్దాక్షిణ్యంగా చంపి వేస్తున్నారని, ఈ పద్ధతులు మార్చుకోవాలని, విప్లవ పార్టీలన్నీ ఒక్క తాటి పైకి వచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం వెంకటస్వామి, బొంతల లక్ష్మీనారాయణ, రత్నం రాజన్న, రత్నం ఐలయ్య, బొంకూరి రామచందర్, మహిళా నాయకురాళ్లు బొల్లం పూర్ణిమ, లింగాల అమృత తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కాకా వెంకటస్వామి జయంతి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు,బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.బతుకమ్మ సంబరాలలో కళాశాల విద్యార్థులు,మహిళా అధ్యాపకులు కలిసి బతుకమ్మ పాటలకు డ్యాన్సులు చేస్తూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ.. బతుకమ్మ గొప్పతనం గురించి పూలనే దేవతగా పూజించే మన తెలంగాణ సంప్రదాయం గొప్పదని, బతుకమ్మ ఆవిర్భావం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి పి రాంబాబు మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాక) 95వ జయంతి వేడుకలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 5 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలో గడ్డం వెంకటస్వామి(కాక) "95వ జయంతి కార్యక్రమం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం పట్టణంలోని ఏఎంసి వద్ద కాకా విగ్రహానికి పూలమాలవేసి పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి కార్యక్రమం చేయడం జరిగింది. వారి జ్ఞాపకార్థం నిరుపేదలకు వంద దుప్పట్లను పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో చాలా వైభవంగా జరిగింది. సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దర్శించుకున్నారు.వారికి ఈఓ భాస్కరరావు అర్చకులు వేదా శీర్వచనం ఏర్పాట్లు చేసి అంనంతరం స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

సమీక్షలో సింగరేణి జిఎంలకు సీఎండీ ఆదేశం

మందమర్రి అక్టోబర్ 5 (వాయిస్ టుడే) బొగ్గు ఉత్పత్తి లక్ష్యం చేరుకోవాలంటే రోజుకు రెండు లక్షల పదివేల టన్నుల ఉత్పత్తి చేపట్టాలని సింగరేణి సీఎండి శ్రీధర్ తెలిపారు. శనివారం ఆయన హైదరాబాదులోని సింగరేణి భవన్ నుండి అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి రవాణా పై సమీక్ష నిర్వహించారు.వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కోసం ఇకపై రోజుకు కనీసం రెండు లక్షల పదివేల టన్నుల బొగ్గు ఉత్పత్తి బొగ్గు రవాణా జరపాలని 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెను తొలగించాలని అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో పెద్ద ఎత్తున నిలువ ఉన్న నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. తద్వారా నిర్దేశిత ఓవర్ వర్ధన్ తొలగింపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందన్నారు. అన్ని ఏరియాలో జిఎంలు దీనిపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. అలాగే బొగ్గు నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించాలని వినియోగదారుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనలని అన్నారు. ఈ ఏడాది ప్రారంభం కావలసిన నైని బొగ్గు బ్లాక్. వికే, రొంపేడు, గోలేటి ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ప్రాథమిక అటవీ పర్యావరణ అనుమతులను సాధించడం జరిగిందని, గనుల ప్రారంభానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రతి ఏరియా సాధించిన ఉత్పత్తి లక్ష్యాలను సమీక్షించారు.ఇప్పటికే అర్ధ సంవత్సరం పూర్తయిన సందర్భంగా మిగిలిన తెరపి కాలంలో ఇచ్చిన లక్ష్యాలను దాటి ఉత్పత్తులు సాధించాలన్నారు. ఏరియా జనరల్ మేనేజర్లు సూచించిన కొన్ని సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, జి వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి .ఎం సుభాని ,జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్ ,జనరల్ మేనేజర్ సి.పి పి రవికుమార్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు ఈ సమీక్ష లో పాల్గొన్నారు.

యన్మన్‌గండ్ల ప్రభుత్వం కాలేజీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్.5: నవాబుపేట్ మండలం యన్మన్ గండ్ల గ్రామాలలో ప్రభుత్వం జూనియర్ కళాశాల యందు ప్రిన్సిపల్ మద్దిలేటి, ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ విద్యార్థులు కాలేజీ తోటి ఉపాధ్యాయులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ మద్దిలేటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కాక 95వ జయంతి వేడుకలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 5 2024 (వాయిస్ టుడే) : మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యం లో గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. గడ్డం వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ శ్రీమతి జక్కుల శ్వేత శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసా రావు, కౌన్సిలర్లు, కొఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకా జయంతి సందర్భంగా భోజన వసతి కల్పించిన చైర్మన్ జక్కుల శ్వేత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 5 2024 (వాయిస్ టుడే) : మాజీ కేంద్ర మంత్రివర్యులు కాకా వెంకటస్వామి 95వ జయంతి సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ తన సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ం

బతుకమ్మ ఆడిన ఎంపీ డీకే అరుణ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: పాలమూరు పట్టణంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ, చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా బంగారి బొమ్మ దొరికే నమ్ము మా వాడలోనా అంటూ పాటలకు బతుకమ్మ ఆటలు ఆడిన డీకే అరుణమ్మ, తో పాటు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సతీమణి, ప్రసన్న, పాల్గొన్నారు ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ , యావత్ తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా బతుకమ్మ వేడుకలు ప్రతి ఏటా జరుపుకోవాలని అన్నారు, ఈ సందర్భంగా రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో మధుర నగర్ కాలనీ హాస్టల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన గౌరమ్మకు ప్రత్యేక నిర్వహించి బతుకమ్మ ఆటపాటలతో అక్క చెల్లెలంతా కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కొల్లూరు గ్రామంలో పట్టా పగలే విద్యుత్ వైర్లు చోరీ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 5 : నవాబుపేట్ మండలం కొల్లూరు గ్రామం సమీపంలో ఉన్న కేశవరావు పల్లి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లను దొంగిలించాలని గ్రామానికి చెందిన పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ట్రాన్స్ఫారం, 11 కె.వి వైర్లను చోరీకి పాల్పడి వడ్డారని గ్రామ రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులు చర్యలు తీసుకొని చోరీకి పాల్పడ్డ వ్యక్తులను పట్టుకొని తగిన శిక్షను చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వైర్లను దొంగలించడంతో విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కాబట్టి వ్యవసాయ పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలు జరుగుతున్నాయి . కాబట్టి నవాబుపేట్ మండల పోలీస్ శాఖ అధికారులు కూడా గ్రామాలలో రాత్రి లేదా పగలు పెట్రోలింగ్ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు . అధికారులు చర్యలు తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలిచిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లు

2,00,000/-ల రూపాయల చెక్కును కానిస్టేబుల్ రమణా రెడ్డి కుటుంబానికి అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 5) ఇటీవల మరణించిన 2000 బ్యాచ్ కి చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి తమ తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.తమతో పాటు పోలీస్ శాఖలో భర్తీ అయిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థికంగా వారికి కొంత సహాయాన్ని అందజేసిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం మరణించిన కానిస్టేబుల్ రమణారెడ్డి ప్రస్తుత కుటుంబ పరిస్థితులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు 2000 బ్యాచ్ నకు చెందిన సుమారు 15 మంది కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో డీజే పై నిషేధం: ఎస్ ఐ అజయ్ కుమార్

కోదాడ /నడిగూడెం: అక్టోబర్5(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా పరిధిలో ఈ నెల 14 వరకు కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డిజే లతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్స్ ల వినియోగంపై నిషేధం విధిస్తూన్నట్లు జిల్లా ఎస్పి ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా.. నిషేధించడం జరిగిందన్నారు. అందువల్ల నడిగూడెం మండలంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ అధిక శబ్ధం కలిగించే డిజే లను వినియోగించ రాదన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విషయంలో నడిగూడెం మండల పోలీసు వారికి సహకరించాలని నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ కోరారు.

సిపిఎం శాఖ కార్యదర్శిగా మోహన్‌రావు

కోదాడ /నడిగూడెం, అక్టోబర్. 5 (వాయిస్ టుడే) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండల రామాపురం సిపిఎం శాఖ మహాసభలో మాట్లాడుతున్నజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దేవర వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్, ఈ మహాసభ కి వీరయ్య అధ్యక్ష వహించగా, శాఖ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఏనుగుల మోహన్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు ,వీరయ్య ,రాములు ,పవన్, వీరయ్య,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.